నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 18 ఫిబ్రవరి 2025 15 పేజీలు

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలువు దోపిడి...

# నిభందనలు ఉష్ కాకి...



- ఆర్.ఎం.పి., పి.ఎం.పిలతో ప్రైవేట్ అసుపత్రి యాజమాన్యాలు కుమ్మక్కు
- కొరియా థెరపిల పేరిట దండిగా దండుకుంటున్న ఆర్.ఎం.పి
- రోగాన్ని బట్టి కమీషన్, సర్జరీలకు వేలల్లో చెల్లింపులు..
- నెలలో ఒకసారీ పార్టీలు, ఆసుపత్రికొక పీఅర్వో
- ఇంత జరుగుతున్న నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహారిస్తున్న అధికారులు

2లో





**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

వైద్యోనారాయణహరీ అంటారు...కష్టాలొచ్చినప్పుడు దేవుడిని, రోగాలొచ్చినప్పుడు వైద్యులను తలుచుకుంటారు. అలాంటి గొప్ప హెూదాలో ఉన్న వైద్యులు కొందరు పక్కదారి పడుతున్నారు. నమ్మినానబోస్తే పుచ్చిబుర్రలు చేసినట్టు రోగం సోకి బాధపడుతున్న పేషెంట్లకు లేనిపోనివి చెప్పి భయాందోళనకు గురి చేస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆసుపత్రిల యాజమాన్యం ఇష్ట" రాజ్యాంగం"గా వ్యవహరిస్తున్న మామూళ్ల "మత్తు"లో అధికారులు జోగుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల వద్దనుండి డబ్బులను జలుగలా తాగుతున్న వైనంపై సూర్య అందిస్తున్న కథనం...

### కాంగ్రెస్ ప్రభుత్వం

## ఉంటుందో ఊడుతుందో...

- కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్...
- ఐఏఎస్‌లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా..??
- కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది
- ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?
- మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది
- కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపిని ఓడించాలని బీఆర్ఎస్‌చూస్తోంది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్క తప్పు చేయాలని అంటే... ఐఏఎస్ లు మూడు తప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. సీఎంగా ఉంటూ అవినీతిని, తప్పులను నిరోధించాల్సింది పోయి తప్పులు చేయాలని చెప్పడమేంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ఒప్పుకున్నట్లయిందన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు. కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల నిరుద్యోగ (మిగతా 2లో)



### బిఆర్ఎస్,బిజెపిలది

## గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తీ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయి కారి ఒప్పందం
- క్షేత్రస్థాయిలో బలహీనపడ్డ బిఆర్ఎస్
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి.
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బిఆర్ఎస్,బిజెపిల సంబంధం గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తీ అన్న చందంగా తయారయిందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం సిరిసిల్ల పట్టణం లోని కె కన్వెన్షన్ హాల్లో మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా (మిగతా 2లో)



## కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- తంగళ్లపల్లి మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**సూర్య తంగళ్లపల్లి**

2లో



## ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలువు దోపిడి...

# నిభందనలు ఉష్ కాకి...

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

**ఓకే డాక్టర్ ద్విపాత్రాభినయం...**

కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓ డాక్టర్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు,కల్లూర్ రోడ్డులోని ఓ పిల్లల ఆసుపత్రి లో కూడా వైద్యం అందిస్తున్నాడు,ఆ ఆసుపత్రి డాక్టర్ల లిస్టులో కనీసం విజిటింగ్ డాక్టర్ అని లేకపోవటం కొసమెరుపు,సదురు డాక్టర్ ఓపిని బట్టి ఆ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేస్తున్నాడు, అయినా ఇలాంటివి సదురు అధికారులకు కనబడవూ...

**ఆర్.ఎంపీ,పీఎంపీ లే కీలకపాత్ర....పీఆర్వోలే సెటిల్మెంట్....**

కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్, మెట్పల్లి ,కోరుట్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్రైవేట్ ఆస్పత్రులు గత రెండు సంవత్సరాలుగా అత్యధికంగా పెరిగాయి, దీనికి తోడు సదరు ఆసుపత్రి యాజమాన్యం ఆస్పత్రికి చెందిన పలువురిని పీఆర్వోలుగా నియమించుకున్నారు. వారు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపి ,పిఎంపీలతో టచ్ లో ఉంటూ పేషెంట్లను పంపించడంలో కీలకపాత్ర పోషిస్తారు, వీరికి ఆస్పత్రి యాజమాన్యం నెల నెలకు జీతం చెల్లిస్తుంది, దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు గ్రామీణ వైద్యులు పేషంట్లను, పీఆర్వో ద్వారా లేక నేరుగా పంపించి సొమ్ము చేసుకుంటున్నారు, ఓ వ్యక్తికి ఏదైనా శస్త్ర చికిత్స అవసరం ఉందని తెలిస్తే తాము చెప్పిన వారి వద్దకు వెళ్తే తక్కువ మొత్తంలో వైద్యం అందుతుందని ఆర్ఎంపీ డాక్టర్ చెప్తారు, ఒకవేళ సదరు పేషంటు నమ్మలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు పి ఆర్ ఓ తో మాట్లాడించి ఎలాగైనా ఆపరేషన్ చేయించుకనేలా చేస్తారు, రోగి ఒక్కసారి ఆస్పత్రిలో అడ్మిట్ అయినా వెంటనే కమిషన్ సదరు ఆర్ఎంపీ డాక్టర్ అకౌంట్లో పడుతుంది, ఆపరేషన్ కు, ఇతర వైద్యానికి కూడా దపలవారీగా ఎప్పటికప్పుడు కమిషన్ అందజేస్తారు, ఓ మహిళకు కడుపులో కనితి తీసివేసేందుకు సాధారణంగా ఆస్పత్రిలో అన్ని కలిపి 20 వేల రూపాయలు అవుతుండగా, పేషెంట్లను భయభ్రాంతులకు గురిచేసి 70 నుండి 80 వేల వరకు చెప్పి ఆ తర్వాత పది నుండి 20,000 తీసేసినట్లు నమ్మించి ,50 వేల వరకు తీసుకుంటారు. ఇందులో 10 నుండి 15 వేల వరకు సదరు ఆర్ఎంపీ డాక్టర్ కు అందజేస్తారు...

**కొరియా వైద్యం-సుజోక్ థెరిపి**

ముట్టుకుంటే 300 అన్నట్టు ఓ పక్క ప్రైవేట్ ఆస్పత్రుల వ్యవహారం ఎలా ఉంటే, కొరియా దేశం నుండి వైద్యం నేర్చుకుని వచ్చామంటూ కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో సుజోక్,కలర్,థెరపి పేరుతో ప్రైవేట్ థెరపీ అసుపత్రిలు వెలిసాయి, శరీరంలో ఏ భాగంలోనైనా నొప్పి ఉంటే ఎలాంటి మందులు లేకుండా కేవలం విత్తనాలతో వ్యాధి నయం అవుతుందని వైద్యం చేస్తున్నారు,ఒక సిట్టింగ్ కు పదిహేనువందల వరకు వసుల్ చేస్తున్నారు. సయాటికా, వెన్నుపూస నొప్పులు, మోకాళ్ల నొప్పులు,నడుము నొప్పి ఇలా ఏ నొప్పినైన ఇట్టే తగ్గిస్తానని చెపుతూ వేలల్లో దండుకుంటున్నారు.కోరుట్లకు పదికిలోమీటర్ల దూరంలో ఉంటె ఓ పెద్ద గ్రామపంచాయతీ లో ఇది మూడేళ్లుగా జరుగుతున్న పట్టించుకునే వారు లేరు, అధునాతనమైన హంగులతో ఎక్విమెంట్ లు వాడుతూ వాటి ద్వారా వైద్యం అందిస్తున్నామని చెపుతున్నారు.ఇది ఏ నిబంధన ప్రకారం చేస్తున్నావని అడిగితే దీనికి ఎలాంటి పర్మిషన్ అవసరం లేదని,జిల్లా వైద్యాధికారికి కూడా చెప్పాల్సిన అవసరం లేదని సదురు ఆర్.ఎం పీ వైద్యుడు చెపుతున్నాడు.పదిహేను సంవత్సరాలు ఆర్.ఎంపీగా కొనసాగుతున్న సదురు వైద్యుడు ఓవర్ నైట్ లో ఇలా పెద్ద పెద్ద డాక్టర్లు నయం చెయ్యలేని రోగాన్ని నయం చేస్తున్నానని చెప్పుకోవటం విశేషం, సదురు ఆర్ఎంపి వైద్యుడు వచ్చిన ప్రతివారికి ఎంఆర్ఐ సిటీ స్కాన్ చేయించుకోవాల్సిందిగా సూచిస్తాడు దీంతో అందులో వచ్చే కమిషన్ కూడా తీసుకుంటాడు..

**మల్టీ స్పెషాలిటీ రూటే "సపరేట్"**

కోరుట్ల నియోజకవర్గంలో గడిచిన సంవత్సర కాలంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో ప్రైవేటు ఆస్పత్రిని నెలకొల్పుతున్నారు, మల్టీ స్పెషాలిటీ అంటే అందులో అన్ని రకాల వైద్యం అందించే వైద్యులు ఉండాలి. కానీ జనరల్ ఫిజీషియన్, లేక ఎమ్మెస్ సర్జరీ మాత్రమే పెట్టుకుని మల్టీ స్పెషాలిటీ తో కాయాపన చేస్తున్నారు, కొన్ని ఆస్పత్రుల్లో జనరల్ ఫిజీషియన్ ఉండగా ఏదైనా రోడ్డు ప్రమాదం సంభవించిన వ్యక్తికి అత్యవసర పరిస్థితిలో ఎమ్మెస్ సర్జర్ అవసరం ఉండగా ముందుగా పేషెంట్ ను ఆస్పత్రిలో జాయిన్ చేసుకొని ఆ తర్వాత ఎమ్మెస్ సర్జరీ తీసుకువచ్చి వైద్యం చేపిస్తున్నారు, దీంతో సమయం వృధా కావడం వల్ల కొన్నిసార్లు జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. జిల్లాతో పాటు నియోజకవర్గస్థాయిలో ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పటికీ పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా తనిఖీ నిర్వహించి తర్వాత చేతులు దులుపుకోవడం అధికారులకు అలవాటుగా మారింది, ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపి పిఎంపి వైద్యులు ,ల్యాబ్ లు ఇలా ఎవరికి వారే అడ్డగోలుగా దోచుకున్న కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తే రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్య అధికారుల పట్ల తీవ్రమైన ఆరోపణలు వ్యక్తం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రుల పట్ల ప్రజల నుండి దండిగా డబ్బులు దండుకుంటున్న వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో...

(మొదటి పేజి తరువాయి)

భృతి, ప్రతి మహిళకు స్కూటీ, తులం బంగారం, ప్రతి ఉద్యోగికి పీఆర్సీ, 4 డీఏలు, రైతులకు రైతు భరోసా, బోనస్, రుణమాఫీ బాకీ పడిందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్ ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్ లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని బీజేపీ మండలాధ్యక్షు లతో సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎంపీలు రఘునందన్ రావు, జి.నగేశ్, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల శంకర్, పాల్వాయి హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ కొత్త మండలాధ్యక్షులుగా నియమితులైన తరువాత తొలిసారిగా ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ దమ్ము చూపించండి. పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక బయటనుండి అద్దెకు అభ్యర్థులను తెచ్చుకున్నాయి. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదు. ఈసారి 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం తథ్యం. ఎన్నికల ఫలితాల తరువాత నుండి మళ్లీ అధికారంలోకి వచ్చేదాకా రాష్ట్రంలో బీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించబోతోందనీ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉంది. నిరుద్యోగులు, టీచర్లు, ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది మేమే.ఇయాళ బీజేపీలో ఒక్కో కార్యకర్తపై 10కిపైగా కేసులు నమోదయ్యాయని, రౌడీషీట్లు మేధావులారా...ఆలోచించండనీ అన్నారు.

ఇయాళ పేపర్ల చూసిన. "సివిల్ సర్వెంట్ల పనితీరు బాగోలేదు. ఒక్క తప్పు చేయాలని చెబితే... 3 తప్పులు చేస్తున్నారు. ఏసీ రూంలను వదిలి బయటకు రావడం లేదు"అని సీఎం మాట్లాడుతున్నడు.... ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ మీరే ఒక్క తప్పు చేయాలని అంటే... వాళ్లు 3 తప్పులు చేయకుండా ఎట్లా ఉంటారు? ముఖ్యమంత్రే తప్పులు చేస్తున్నట్లు ఒప్పుకున్నడు. అసలు తప్పే జరగకుండా చూడాల్సిన మీరే తప్పు చేయాలని అంటే ఏ సందేశం పంపుతున్నట్లు? సీఎం వ్యాఖ్యలు చూస్తుంటే... ఈ ప్రభుత్వం ఎప్పుడుంటుందో, ఎప్పుడు ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కొందరు మంత్రులైతే ప్రతి పనికి 15 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు.కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ కొరివితో తలగొక్కోంటోంది. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపితే కేంద్రం ఎట్లా ఆమోదిస్తుంది? మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీల్లో ఎట్లా కలుపుతారు? మేం మొలదారం కట్టుకుంటాం. మాకు గోత్రం ఉంటది. వాళ్లతో మాకు పోలికేంది? ముస్లింలను బీసీ జాబితా నుండి తీసివేస్తే ఆ బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. లేకుంటే ఆమోదించే ప్రసక్తే లేదు అని అన్నారు.ముస్లింలను బీసీల్లో కలిపి అన్యాయం చేస్తున్నారు. కొందరు క్రైస్తవులు ఎస్సీ సర్టిఫికేట్లు తీసుకుంటూ ఎస్సీలకు నష్టం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బీసీ, ఎస్సీ సంఘాలేం చేస్తున్నాయి? ఎందుకు స్పందించడం లేదు? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే మీ పనా? ఒక వర్గానికి కొమ్ముకాయాలని హిందూ సమాజానికి తీరని నష్టం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మేధావులంతా గుణపాఠం చెప్పాలని కోరుతున్నానని అన్నారు.

# బిఆర్ఎస్,బిజెపిలది గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తీ

(మొదటి పేజి తరువాయి)

సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బల్మూరి వెంకట్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. 42 నియోజకవర్గాల్లో జరుగుతున్న ఈ ఎన్నిక ప్రభుత్వానికి సెమీఫైనల్ లాంటిదని, ఫైనల్ మ్యాచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇచ్చినన్నీ ఉద్యోగాలను తమ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ఇచ్చిందని ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా బిజెపితో లోపాయ కారి ఒప్పందాన్ని కుదురుచుకుందని, ప్రజల్లో ఉన్న వ్యతిరేకత దృష్ట్యా ఓడిపోతామనే భయంతో ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు ప్రజల్లోకి వెళ్లడానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అవకాశంగా తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. అంతకుముందు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్నికలు ఎమ్మెల్సీ ఎన్నికలన్నారు. ప్రతి 50 ఓట్లకు ఒక ఇన్చార్జి ఏర్పాటు చేసుకుని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని పార్టీ క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, తోపాటు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లిలోని సిరిసిల్ల మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగదిలోనీ బియ్యం, కూరగాయలు,పండ్లు, కోడి గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.ఆర్ఓ ప్లాంట్ పరిశీలించి,స్వయంగా కలెక్టర్ ఆ నీటిని తాగి నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు మేరకే ఆహార పదార్థాలు, పండ్లు, కూరగా యలు, కోడి గుడ్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.పబ్లిక్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టీ నిత్యం చదివించాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూసా ఫాతిమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినవేడుకలు బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు గాంధీ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి మొక్కలు పంపిణీ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు చేశాడని కొనియాడారు ముఖ్యంగా రైతుల కోసం రుణమాఫీ రైతుబంధు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగునీరు అందించిన మద్దతు ధరలు కల్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రాజ్ కుమార్ సొసైటీ అధ్యక్షుడు పొనగంటి సంపత్ మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి మనోహర్ రావు సంపత్ రావు జె కే జానీ నవీన్ దయ్యాల శీను తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
మంగళవారం 18 ఫిబ్రవరి 2025


# అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి

## - గంజాయి నిందితులపై నిఘా ఉంచాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యక్రమంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపి కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థలపరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు,నిందితుల అరెస్ట్, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు,కోర్టు ట్రయల్స్ వరకు తీసుకోవలసిన చర్యల పై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ





అక్రమంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని అధికారులను ఆదేశించారు.జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారియొక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గంజాయి కిట్ల సహాయంతో తనిఖీలు నిర్వహించి, తనిఖీల్లో పాజిటివ్ వస్తే కేసులు నమోదు చేస్తూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. యాంటి తెఫ్ట్ అలారం లాక్ ఫర్ హోమ్ స్మార్ట్ సెన్సార్ అండ్ మాగ్నెటిక్ యాంటి అలారం ఫర్ డోర్స్, విండోస్ లాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని, విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించలని,నేరాల నియంత్రణ కోసం సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.అటవీ జంతువులను వేటాడే వారిపై నిఘా కఠినతరం చేయాలని, తరచు జంతువుల వేటకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. కుల పంచాయతీ పేరుతో కుల బహిష్కరణకు పాల్పడుతే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు వీర్రప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,ఎస్.ఐ లు మారుతి, అశోక్, ప్రశాంత్ రెడ్డి,పృథ్వీందర్ గౌడ్,ప్రేమనందం, ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్, డిసిఆర్బీ ఎస్.ఐ జ్యోతి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు.సోమవారం నాటి ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు-52, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌కు-14, జిల్లా సంక్షేమ అధికారి, ఉపాధి కల్పన అధికారికి 6 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేటకు 4, జిల్లా వైద్యాధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీఆర్ డీఓ, విద్యా శాఖకు మూడు చొప్పున, వ్యవసాయ శాఖ, సెస్, ఎస్పీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్లపల్లికి రెండు చొప్పున, అటవీ శాఖ, ఎస్పీసీ, ఆర్టీఓ, మైన్స్ ఏడీ, ఆర్ సీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, మత్స్య శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎంపీడీవో వీర్నపల్లి, చందుర్తి, వేములవాడ, గంభీరావుపేట బోయినపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో డైరెక్టర్

**- గుడి శ్రీనివాసరెడ్డి**

**సూర్య, బోయినపల్లి**



ప్యాక్స్ పాలకవర్గం సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. బోయినపల్లి ప్యాక్స్ సంఘం డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గుడి శ్రీనివాసరెడ్డి.

## బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి**

**సూర్య, వేములవాడ**



రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా 42 శాతం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు విద్యలో ఉపాధిలో 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బీసీ సాధికారిత సంఘం పక్షాన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా పలువురు సంఘ నేతలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా, పటిష్టవంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదని సర్వే తప్పుల తడకగా మారిందని, అన్ని బీసీ కుల సంఘాలు, మేధావులు, సామాజిక వేత్తలు వ్యతిరేకించడంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఈ నెల 16 నుండి 28 వరకు సర్వే చేపట్టుటకు నిర్ణయించినట్లు, ప్రభుత్వం సర్వేకు విధించిన గడువు 12 రోజులు సరిపోదని, నెల రోజులకు గడువును పెంచాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల బాలయ్య, తీగల శేఖర్ గౌడ్, ఆకారపు మహేష్, శివరాం, మారం కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు, చింతకుంట వెంకటేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామికి ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ, పట్నం, బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సంగ సభ్యులందరూ కలిసి మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అంగరంగ వైభవంగా మల్లన్న స్వామికి పట్నాలు వేసి ఒగ్గు కళాకారులతో ఒగ్గు కథలతో స్వామి వారిని మెప్పిస్తున్నారని పేర్కొన్నారు. కులం ఒక బలగం బలం అని నిరూపిస్తూ అందరు కలసి ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. సట్టి వారాలలో మల్లన్న స్వామి వారికి ఎంతో నిష్ఠతో పూజలు చేస్తారని అన్నారు. పేద ప్రజల కొంగు బంగారమైన ఆ మల్లన్న స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తానని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బాలికలకు బంగారు పతకాలు

**సూర్య, కోనరావుపేట**



రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బాలికలు బంగారు పతకాలు సాధించినట్లు ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్ స్ట్రక్టర్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో కోనరావుపేట మండలం బావుసాయిపేట ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బంగారు పతకాలను సాధించారు. ఈ పోటీల్లో నలుగురు బాలికలు బంగారు పథకాలు సాధించారు.సీనియర్ కరాటే విభాగంలో భూక్య గంగాదేవి గోల్డ్ మెడల్, ఎస్.కె సల్మా గోల్డ్ మెడల్, జూనియర్ కరాటే విభాగంలో జంగం శివాని గోల్డ్ మెడల్, హర్షినిలు గోల్డ్ మెడలు సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కరాటే ఇన్ స్ట్రక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించాలి

**- గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

**- జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. పెంచలయ్య**

**సూర్య, గంభీరావుపేట**





ఆసుపత్రికి వచ్చే రోగు లకు సకాలంలో వైద్యం అందించాలని సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరత గతిన పూర్తి చేయాలని సూచించారు. వేసవికాలంలో వడదెబ్బతో వచ్చే రోగులకు తగిన వైద్యం సకాలంలో అందించాలన్నారు. ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు అయ్యేలా కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని అత్యవసర సమయాల్లో అవసరమైతే ఆరోగ్యశ్రీ నిధుల నుంచి తెప్పించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సృజన్ వైద్యులు సింధుజ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల పరీక్షల ఇంటర్నల్ మార్కులను ప్రత్యేక ప్రధానోపాధ్యాయుల బృందం పరిశీలించింది.సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి అధ్యక్షతన 10 తరగతి విద్యార్థుల సబ్జెక్ట్స్ పరీక్షల పత్రాలను క్షుణ్ణంగా జిల్లా పరిశీలన బృంద సభ్యులు ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, తూముకుంట నరేందర్ రెడ్డి, వంశీధర్ లు పరిశీలించారు.ఇంటర్నల్ మార్కులను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రికార్డులను క్రమ పద్ధతిలో అందుబాటులో వుంచడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొమ్ము రమేష్,మంద పద్మలత,రొండ్ల జగన్మోహన్ రెడ్డి,మొలుగూరి అరుణ,అలుగొండ ఉమారాణి,సూరంపల్లి శ్రీనివాస్,రమేష్‌లు వున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బాణాసంచాల పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాపు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. త్వరలో మళ్లీ ముఖ్యమంత్రిగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కళావతి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,కళావతి తిరుపతి నాయక్, దేవరాజు, నాగరాజు, చాంద్ పాషా, భరత్, దేవరాజు, సీనియర్ నాయకులు భగవతం,రవి పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# జగిత్యాల

మంగళవారం 18 ఫిబ్రవరి 2025



## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు..



ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### - దేవాలయ నిర్మాణానికి సహకరిస్తా - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ వారి జయంతి వేడుకలు మండలంలోని నక్కల పేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సేవలాల్ మహా రాజ్ ని దర్శించుకొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొ



న్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ వారి దేవాలయ నిర్మాణానికి సహకారం కావాలని కోరడం జరిగిందని, తప్పకుండా వారి దేవాలయ నిర్మాణంలో సహకారం అందిస్తామని తెలిపారు. సేవలాల్ కరుణా కటాక్షాలు, స్వామివారి ఆశీర్వాదం మన ప్రాంత ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాలి

### - జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని, రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్నప్పుడు ఇచ్చిన వైద్యుల, సహాయ సిబ్బం ది పేర్లు మాత్రమే ఉండాలని అన్నారు. ఎవరైనా సిబ్బంది వెళ్ళిపోయినా కొత్తవారు వచ్చిన మళ్లీ నమోదు చేయించుకున్న తర్వాతే వారి సేవలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్స్‌లో అందిస్తున్న సేవలకు టారిఫ్ బోర్డ్స్ ను తెలిపే విధంగా హాల్లో ప్రదర్శించవలెనని సూచించారు. అర్హత లేని వైద్యులను నియమించుకోరాదని తెలంగాణ మెడికల్ బోర్డు కౌన్సిల్లో తప్పనిసరిగా నమోదయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం,హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రామాజీ పేట్ గ్రామంలో మైస ప్రశాంత్ అనే యువకుడు మరణించగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. అలాగే రాయికల్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలో పారిపల్లి లక్ష్మీరాజం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరాజ రెడ్డి,తలారి రాజేష్, నారాయణ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, సుధీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నందిలింగేశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఎద్దండి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ తరఫున గ్రామ ప్రారంభంలో కోమటి కొండాపూర్,కోజన్ కొత్తూరు, ఎద్దండి మధ్య గల చౌరస్తావద్ద నంది లింగేశ్వరుల విగ్రహాలను గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో గంగా జలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి, హెూమయాగాల నడుమ, వేదమంత్రాల సాక్షిగా నందిలింగేశ్వరులను ప్రతిష్టాపన చేయడం జరిగింది. గ్రామంలోని మాల కులసంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా నీరటి శంకర్ లతిక విగ్రహ దాతలుగా నిలిచారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ పాల్గొని మాట్లాడుతూ పని ప్రారంభించిన 20 రోజుల్లో ప్రతిష్టాపనచేయడం మీ పట్టుదలకు నిదర్శనమని తెలుపుతూ హరిజన సంఘ సభ్యులని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ మూడు విభాగాల అధ్యక్షులు నీరటి రత్నం, బట్టు రవి, భీమ రవి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, గ్రామ నాయకులు కల్లెడ గంగాధర్,లక్కడి నరసవ్వ, దాసరి చిన్న రాజన్న, తదితరులు, మాలకుల సంఘసభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్పెషల్ డ్రైవ్ లో వాహన తనిఖీలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల్ ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేసారు. రాయల్ ఎన్ఫీల్డ్ అను బండికి శబ్దం ఎక్కువగా వచ్చుటకు అదనంగా సైలెన్సర్ పెట్టడం వలన ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినందుకుగాను అతని బండి యొక్క సైలెన్సర్ తీపించడం జరిగినది. ఇక మీదట ఎవరైనా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్ పాటించనివారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందనీ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్పై తెలిపారు.

## రేపు లక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత హుండీ లెక్కింపు ఉంటుందని ఈవో శ్రీనివాస్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం 19వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి లెక్కించబడునని తెలియజేశారు.

## మొబైల్ టిఫిన్ సెంటర్లను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో రోడ్ల వెంట మొబైల్ వ్యాన్లపై, నాలుగు చక్రాల బండ్లపై నిర్వహించు టిఫిన్స్ హెూటళ్లపై మున్సిపల్ సిబ్బంది సోమవారం దాడులు నిర్వహించారు.ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించు వారికి హెచ్చరించి అట్టి ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. పారిశుధ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పరిశుభ్రత పాటించని వారికి మొదటిసారిగా హెచ్చరించడం జరిగినది. హెూటల్లో పరిశుభ్రతను పాటించని వాటిని మా దృష్టికి తీసుకు వస్తే వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జి మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీకాంత్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ జవాన్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి ఎంపిక

**సూర్య జగిత్యాల**



ఈనెల 20 నుండి 23వ తేదీ వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓల్డ్ హై స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న శివకుమార్ ఎంపికైనట్టు పిడి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా సెలక్షన్స్ వివేకానంద స్టేడియంలో గత శనివారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సెలక్షన్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి శివకుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆనందరావు,సూర్య ప్రకాష్ అభినందించారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**సూర్య, రాయికల్**



స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుంటామని నిరూపించారు రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన యువకులు. రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతనితో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా మృతునికి కుటుంబానికి రూ.20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు ఏనుగంటి రాజు, ఆర్మూరు రవి,మట్టిమల్ల శ్రీనివాస్,తిరుమల,నరేష్,రాజశేఖర్, కంటే నవీన్, వేములవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో బ్లాంకెట్ల పంపిణీ

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యుడు ఎండబెట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండబెట్ల ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో సైతం మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను గెలిపించుకోవడం కోసం తీవ్రంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్, మాజీ సర్పంచ్ డైరీ మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పసుల రాజ్ కుమార్, నాయకులు గంగారెడ్డి పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
మంగళవారం 18 ఫిబ్రవరి 2025 5


## యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- ఎమ్మెల్సీగా వూటుక్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, గడిచిన ఏడాది కాలంలో 55 వేలకు పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఎన్టీపీసీ లోని ఓ ప్రైవేటు గార్డెన్స్ లో రామగుండం నియోజకవర్గానికి చెందిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దాదాపు 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఖాళీలను గుర్తించి నియామకాలు చేపట్టడం జరుగుతుందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసి ఇప్పటికే 55 వేల



పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మరో మారు స్పష్టం చేశారు. ప్రైవేటు రంగాల్లో సైతం యువత రాణించేందుకు ప్రపంచ ప్రఖ్యాత 10 విశ్వవిద్యాలయాలు తెలంగాణ అంతటా రూ.300 కోట్ల వ్యయంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం జరుగుతుందని వివరించారు. మెగా డీఎస్సీ నిర్వహించి పదివేల పైచిలుకు టీచర్ల నియామకాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా డీఎస్సీ-2008 లో నష్టపోయిన 1,382 మంది బీఈడీ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి యువత, ఉద్యోగులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. గ్రాడ్యుయేట్లతో పాటు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, న్యాయవాదుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వూటుక్కూరి నరేందర్ రెడ్డిని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ గా భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, అన్నయ్య గౌడ్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, మాజీ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, తాళ్ళపెల్లి యుగేందర్, గట్ల రమేష్, ఎండీ.ముస్తఫా, దీటి బాలరాజు, ధూళికట్ట సతీష్, పెండ్యాల మహేష్ తదితరులతోపాటు మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండల పంచాయతీ కార్యదర్శులు నూతన కార్యవర్గాన్ని సోమ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమైన కార్యదర్శులు మండల అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాధ, ప్రధాన కార్య దర్శిగా రాజేష్ కుమార్, కోశాధికారిగా సాగర్, మీడియా ఇన్చార్జిగా అభి జిత్, కార్యవర్గ సభ్యులు రమేష్, రవీందర్ రెడ్డి, మంగారెడ్డి, ఆసియాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం త్వరగా తీసుకురావాలి

**- మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు**

**సూర్య మంథని**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం త్వరగా తీసుకురావాలని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్ హరిబాబు అన్నారు. న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణిలు దారుణ హత్యకు గురై నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నందున దోషులను శిక్షించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన ఆవేదన వక్తం చేశారు. మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాద దంపతుల వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగా రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి చట్టం తీసుకురావలసిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రాగోత్తమ్ రెడ్డి, కార్యదర్శి ముస్కుల సహేందర్ రెడ్డి, న్యాయవాదులు సువర్ణ చంద్రశేఖర్, ఎస్.భాస్కర్ రెడ్డి, చంద్రుపట్ల రమణకుమార్ రెడ్డి, బొట్ల ఆంజనేయులు, శశి భూషణ్ కాచే, ఆర్ల నాగరాజు, దహగామ్ శ్రీనాథ్, ఐక్యతట్ల సతీష్, భాగ్యలక్ష్మి, రాచర్ల రాజేందర్, కె.వ్యాస్ కుమార్ పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**- సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మహిళల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మహిళల సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ, బాలసదనం కోఆర్డినేటర్ సిహెచ్ సమలతలు అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదులాపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ, బాలసదనం కోఆర్డినేటర్ సిహెచ్ సమతలు హాజరై మాట్లాడుతూ జిల్లాలో అనాథ, తల్లి లేదా తండ్రులను కోల్పోయిన బాల బాలికల సంరక్షణ కొరకై జిల్లా కేంద్రం నందు బాలసదనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆడపిల్లల సంరక్షణ, ఉన్నత విద్య, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు. అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సేవలు, పి సి & పి ఎన్ డి టి చట్టం, సీనియర్ సిటిజన్స్ సేవలు, పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, ప్రతినిధులు, ఐసీపీఎస్ బృంద సభ్యురాలు బి.మమత, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 23న ఏ.ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం

**సూర్య సెంటినరీ కాలనీ**



గోదావరిఖని మార్కండే య కాలనీలోని రాజ్య లక్ష్మి గార్డెన్‌లో ఈ నెల 23వ తేదీన ఏ.ఐ.ఎఫ్. టీ. యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నారు. కార్మిక, కర్షక,ఐక్యత సాధించి కార్పొ రేటీకరణ, కాంట్రాక్టీకరణ దోపిడిపై,కార్మిక సమస్యల పైన ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం అడ్రియాల గని, ఓసీపీ-2 లో కార్మికులను కలిసి గేట్ మీటింగులు నిర్వహించారు.ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను సింగరేణిలో గెలిచిన సంఘాలు అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గై హాజర్ పేరు మీద కార్మికులను తొలగించే విధానాన్ని నిలిపివేయాలని,డిస్మిస్ చేసిన కార్మికులను ఉద్యోగాలకు తీసుకోవాలని, మారు పేర్లతో ఇబ్బంది పడుతున్న కార్మికుల సమస్యలను యజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలను గెలిచిన సంఘాలు పరిష్కరించడములో విఫలమైనయని, కార్మిక సమస్యలపైన కార్మి కులు వర్గం ఐక్యంగా ఉద్యమించాలని,కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, యూనియన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని కరపత్రాలను రిలీజ్ చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు ఎం. రాయమల్లు, జి. రాములు, టి రత్నకుమార్, ఎం. రామస్వామి, బి.యాకన్న, అరుణోదయ నాయకులు పల్లె లింగయ్య,జనగాం, చిన్నయ్య,సిహెచ్ యాకూబ్, సదానందం, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక ,కుల గణన సర్వేలో నమోదు చేసుకోని వారికి మరొక అవకాశం కల్పిస్తూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో అల్లం పూర్ణచందర్ రావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 28 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు. దీనిపై టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కి కాల్ చేసి నమోదు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య- సుల్తానాబాద్**



పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఆదివారం సిరిసిల్లలో జరిగిన మొదటి రాష్ట్రస్థాయి కుంగ్ ఫో కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్, జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.

## రత్నాపూర్‌లో డీపీఓ వీర బుచ్చయ్య పర్యటన

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్‌లో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వీర బుచ్చయ్య పర్యటించారు. గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీకి వెళ్లి మొక్కల పెంపకమును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను 100% పూర్తి చేయాలని ఆదేశించారు. పచ్చదనము పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. ఈయన వెంట పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## బాల్య మిత్రుల చేయూత

**- ఆర్థిక సహాయం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దకల్వల గ్రామంలో గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యం తో శ్రీరాం రాములు మరణించారు. వారి కుటుంబానికి చిన్న నాటి స్కూల్ స్నేహితులు 18000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాములు కు భార్య మమత, కూతుర్లు అధ్యశ్రీ, రిత్విక ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి (సెల్ నంబర్ 7680976341) ఎవరైనా ఆర్థిక సహాయం అందించాలని మిత్రులు కోరారు.

# అంగరంగ వైభవంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

## - లక్ష్మీనరసింహస్వామి నామస్మరణతో మార్మోగిన జాతర ప్రాంగణం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ పరిసరాలు గుట్ట కింద పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వేళలో స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుట్టపై నుండి ఊరేగింపుగా తీసుకొని వచ్చి రథంపై ఉంచి వేద పండితులు మంత్రోత్సవాల నడుమ స్వామివార్లను గ్రామస్తులతోపాటు జిల్లా నలదిక్కుల నుండి వేలాది మంది వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రథయాత్ర ఆద్యాంతం భక్తులు నరసింహ స్వామి గోవిందా గోవిందా అనే నామ స్మరణతో మార్మోగింది. రథోత్సవం సందర్భంగా స్వామివారి రథాన్ని రంగురంగుల పూలతో అలంకరించి డప్పు చప్పుల నడుమ కోలహాల మధ్య వివిధ వేషధా రణలో నరసింహ స్వామి వేషధారణలతో



నరసింహస్వామిని ఊరేగింపుగా తీసు కొని వచ్చి రథంపై ఉంచి రథయాత్ర నిర్వహించారు. రథోత్సవం వేడుకలకు ప్రధానార్చకులు వేద పండితులు శ్రీ ఉద్దిపర్తి సంతోషాచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు నిర్వహించారు. రథోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వేషాధరణలో గత 6 సంవత్సరాలుగా ఆకట్టుకుంటున్న రిటైర్డ్ ఏ.ఎస్.ఐ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వామివారి రథోత్సవం వేళా దాదాపుగా 40వెల మంది వరకు భక్తులు దర్శించుకున్నారని అంచనా. జాతరకు విచ్చేసినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ అధికారి ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, రఘు,వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.జగిత్యాల రూరల్ సీ ఐ కృష్ణారెడ్డి,బీర్పూర్ మండల ఎస్సై కుమారస్వామి, సారంగాపూర్ ఎస్ ఐ దత్తాద్రి, జగిత్యాల రూరల్ ఎస్ ఐ సదకర్ల ఆధ్వర్యంలో ప్రజల భద్రత దృశ్య భారీ బందోబస్తు నిర్వహించి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ రథోత్సవంలో బీర్పూర్ మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచంద్రరావు, మాజి జడ్ పీ టీ సీ గుడిసె జితేందర్ యాదవ్, మాజి ఆలయా చైర్మన్లు సామ్రాట్, సుమన్, మాజి ఎంపిపి కోలుముల రమణ, మసర్తి రమేష్,శిల్ప రమేష్, నరేందర్, అఖిల్ గౌడ్ వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ పట్టణంలో గులాబీ నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, బస్టాండ్ చౌరస్తా వద్ద కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ వందేళ్లు జీవించాలని, ఆయన ముందుచూపు వల్ల తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు ప్రజలు టిఆర్ఎస్ ను గెలిపించి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేస్తారని అన్నారు. 15 నెలల



కాంగ్రెస్ పాలనలో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, ప్రతి ఒక్కరికి కేసిఆర్ పరిపాలన గుర్తుకు వస్తుందని అన్నారు. ఆయన పాలన తెలంగాణలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజులని అన్నారు. కాంగ్రెస్ పాలన రాష్ట్రాన్ని కొంతకాలం వెనుక బాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐలయ్య, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కల్లేపల్లి రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ఉమామహేశ్వర్, ముత్యం రాజు, కుమారస్వామి, పాల కిషన్, గందె శ్రీనివాస్, ధనవర్ష రాజు, చింత శ్రీనివాస్, అకినపల్లి శిరీష, కమలాకర్, రోశెందర్ పంజాల శ్రీధర్, మధుకర్, లక్ష్మణమూర్తి, సారయ్య, భాస్కర్, శ్రీనివాస్, బత్తుల సమ్మయ్య, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**- మొక్కలు నాటిన గులాబీ నాయకులు**

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినంను పురస్కరించుకొని వృక్షార్చనలో భాగంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు.

# శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్లలో భగవతి విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్, వారి ఆధ్వర్యంలో గత నెలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్లో స్థానిక భగవతి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. పాఠశాల మొత్తంలో తరగతుల వారిగా ప్రకటించిన ర్యాంకులలో వివిధ తరగతులకు చెందిన 6 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచారని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. పాఠశాలలో 8వ తరగతికి చెందిన ఎన్. సుశీల్ కుమార్ రాష్ట్ర స్థాయి 4వ ర్యాంక్, 4వ తరగతికి చెందిన మోక్షజ్ఞ జిల్లాస్థాయిలో 3వ ర్యాంక్ మరియు




సన్విత, రవిచంద్ర, ఆరాధ్యరెడ్డి మరియు సహస్రరెడ్డి జిల్లాస్థాయి కన్సోలేషన్ బహుమతులను సాధించారని తెలిపారు. ఇట్టి బహుమతులను శనివారం హనుమకోండ కాకతీయ యూనివర్సిటిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇట్టి బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేశారని రమణరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణ రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు మరియు పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# సామాజిక సేవలో యువత పాల్గొనాలి

**సూర్య కొత్తపల్లి**



సామాజిక సేవలో యువత విద్యార్థులు నిరంతరం పాల్గొనాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ పూర్తితో నేటితరం యువత ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు యువత ఆల్కహాల్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**సూర్య కరీంనగర్ టౌన్**

రాబోయే వేసవిలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం కొరకు CMD/TGNPDCL కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు



కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలో పర్యవేక్షక ఇంజినీర్ మేక రమేష్ బాబు, డివిజనల్ ఇంజినీర్ జంపాల రాజం చేతుల మీదుగా తీగలగుట్టపల్లి సెక్షన్లో 2x100 KVA కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఛార్జ్ చేసినారు..ఈ కార్యక్రమంలో ఏఈ తీగలగుట్టపల్లి సవాయి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నేతల విస్తృత ప్రచారం

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గన్నేరువరం మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను కలిసి బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ శాసన మండలిలో పట్టభద్రుల సమస్యలను శాసనసభలో వినిపించడానికి అంజిరెడ్డికి మద్దతివ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం బీజేపీతోనే సాధ్యమని, బీజేపీ బలపర్చిన అభ్యర్థికి ఓటువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ ఏలేటి చంద్ర రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మండల్ ఇంచార్జి పుల్లెల రాము, మచ్చ బాలరాజు, బీజేవైఎం నాయకులు వినయ్, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం

## - పలు ప్రవేట్ పాఠశాలలో పట్టభద్రులను కలిసిన నాయకులు

**సూర్య గంగాధర**



గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ ఆధ్వర్యంలో కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని వారిని కోరారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, రాజగోపాల్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర మండల కాంగ్రెస్ నాయకులు కనుకయ్య,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీని వాసరెడ్డి, అట్లా శేఖర్ రెడ్డి, కరుణాకర్, సతీష్,మధు,పడితపల్లి కిషన్, భాస్కర్,వేముల అంజి, ఆనంద్, కిరణ్, నాగేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువులపై అవగహన సదస్సు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి రైతు వేదికలో బద్దిపల్లి గ్రామం మరియు నాగుల మల్యాల గ్రామాల మొక్కజొన్న రైతులకు జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం కృష్ణ మాట్లాడుతూ జీవన ఎరువులు మనం పొలంలో వేసిన రసాయనిక ఎరువులు అయినా భాస్వరం మరియు పొటాష్ ఎరువులను కరిగించి మొక్కలకు అందజేస్తుందని అందు వల్ల ఈ పాస్ఫో సోల్యూబలైజింగ్ బ్యాక్టీరియా (పిఎస్బి) పశువులో ఎరువులో కలిపి దాని వృద్ధి చేసుకొని పొలంలో వేసుకోవడం వల్ల ఇదివరకే భూమిలో ఉన్న ఫాస్ఫరస్ ఎరువులను మొక్కలకు అందేటట్లు చేస్తుందని తెలిపినారు. తదుపరి పిఎస్బి ప్యాకెట్లను రైతులకు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద అందజేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ ఎన్.తిరుపతి గ్రామంలోని మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల మహిళా బృందాలకు అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మహిళా స్వయం సహాయక బృందాలకు ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు సోమవారం మండల



పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. బస్తీ దవఖాన డాక్టర్ జరీనా మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా గర్భాశయ, వక్షోజాల క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. తొలి దశలోనే క్యాన్సర్లను నిర్ధారిస్తే చికిత్స సులువవుతుందని, త్వరగా కోలుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ పంజాల ప్రతాప్, హెల్త్ అసిస్టెంట్ సత్యం, పలువురు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

# లోగుట్టు పెరుమాళ్ల కెరుక

## - ఏరులై పారుతున్న మద్యం - ఎక్సైజ్ శాఖ చర్యలు శూన్యమే
## - ముడుపుల ముచ్చట బహిరంగంగానే.? - ముడుపులు ఎవరి హుండిలో..?

**సూర్య మల్లాపూర్**

కొత్తబిచ్చగాడు పొద్దెగరడు అన్నట్లు ఉదయాన్నే బెల్ట్ షాపులు తెరిచి వుంచడంతో మద్యం ప్రియులు క్రమక్రమేనా బానిసలవుతున్నారు. మండల వ్యాప్తంగా 4వైన్స్ షాపులు వుంటే 40కి పైగా బెల్ట్ షాపులు నిర్వహించి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు పాల్పడినప్పటికి ఎక్సైజ్ శాఖ కన్నెత్తి చూడకపోవడం పై మాముళ్లే కారణం అంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మద్యం అమ్మకాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కాలక్రమేణా దాడులు చేస్తాం బైండోవర్‌ల లిస్టులు చెప్పుతాం అంటూ చేతులు దులుపుకుంటున్నారు.

**- ఏరులై పారుతున్న మద్యం**

లోగుట్టు పెరుమాళ్ళ కెరుక అన్నట్లు ఏరులై పారుతున్న అక్రమ మద్యం పై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లాపూర్ మండలంలోని గోదావరి పరీవాహక గ్రామాల్లో.. గ్రామాల శివార్లలో అక్రమ మద్యం ఏరులై పారుతోంది కనీసం అధికారులకు స్థానిక ప్రజలు సమాచారం ఇవ్వాలన్నా ముడుపులు అప్పజెప్పే వారికి తప్ప మల్లాపూర్ మండలానికి ఎక్సైజ్ అధికారులు ఎవరున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. అక్రమ మద్యం అమ్మకాలపై తీసుకునే చర్యల పై



అవగాహన కల్పించక ఎన్నాళ్ళు అవుతుందో ఊహించనక్కర్లేదు.

**- ఎక్సైజ్ శాఖ చర్యలు శూన్యమే**

పచ్చని పల్లెల్లో గుడుంబా, బెల్ట్ షాపుల మద్యం చిచ్చు రాజేస్తోందని వార్త కథనాలు వస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ లో చలనం లేకపోయింది.మద్యానికి బానిసైన వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ప్రజలు మొరపెట్టుకున్నప్పటికి అధికారుల చర్యలు శూన్యమే. సమాచారం పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయాల్సిందిపోయి సమాచారం ఇవ్వడానికి ప్రజలు ఫోన్ కాల్ ద్వారా సంప్రదించినా స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**- ముడుపుల ముచ్చట బహిరంగంగానే..**

మెట్పల్లి ఎక్సైజ్ సీఐ ప్రజలకు తలనొప్పిగా మారారని బాధ్యతలు చేపట్టిన నుండి ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజలు తమ సమస్యల గురించి ఫోన్ చేసిన స్పందించకుండా, సదరు అధికారి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముడుపులు దండుకుంటూ అక్రమ మద్యం అమ్మకాలకు వత్తాసు పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజా అజీమ్, మహ్మద్ రైస్ ఉద్దీన్ లు మెట్‌పల్లి పట్టణంలో సోమవారం బహిరంగంగానే ఆరోపించారు. సదరు అధికారిపై విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని కాంగ్రెస్ నాయకులతో కలిసి కోరారు.

**- ముడుపులు ఎవరి హుండిలో..?**

ఈ తంతు అంతటికి కారణం ముడుపులు అందటమేనని ప్రజలంతా చర్చించినప్పటికి ఆ ముడుపులు ఎవరి ఖాతాలో పడుతున్నాయో తెలియాల్సి వుంది. బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాల నిర్వాహకులతో దోస్తి కుదిరింది అన్నట్లు ఇన్నెళ్లుగా అక్రమ మద్యం అమ్ముతున్నపటికి బైండోవర్ లే తప్ప అందులోని నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారా అనేది ప్రశ్నార్థకం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నిర్లక్ష్యం వహించిన అధికారుల పై చర్యలు తీసుకుంటారా.. అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాలి.

---

## మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక మార్కెట్ లోగల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మార్కెట్ లోని కూరగాయలు అమ్మే వారికి అల్పాహారణ వితరణకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా





అధ్యక్షులు జిబి రామకృష్ణారావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ నార దాసు లక్ష్మణరావులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదాత కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని పేద ప్రజలకు అల్పాహార వితరణ కార్యక్రమం, అదేవిధంగా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, రక్తదానా శిబిరాలు ఏర్పాటుచేసి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని.. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో.. మళ్లీ అధికారంలోకి వచ్చి.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాబంధువునిగా ప్రజలకు వారి సేవలను చేసే విధంగా ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ కార్పొరేటర్‌లు బండారి వేణు, కంసాల శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, శాతవాహన విశ్వవిద్యాలయ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, నగర బీ ఆర్ ఎస్ వీ అధ్యక్షులు బొంకూరి మోహన్, వడ్లకొండ పరిశరాములు, యూత్ నగర ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నారదాసు వసంత రావు,కలర్ సత్తన్న, తెలంగాణ శ్రీనివాస్ గౌడ్, కర్ర సూర్య శేఖర్, నేతి రవి వర్మ, చొక్కారపు చంద్రం, శనిగరపు సతీష్, దూలం సంపత్, గుర్రం మహేందర్, అజయ్ పాల్గొన్నారు.

---

## మార్పు కోసం వస్తున్న... ఆశీర్వదించండి...

### - విద్యను వ్యాపారం చేయలేదు ....సేవ చేస్తున్న - కార్యకర్తలు కాదని.. కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్
### - స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యను వ్యాపారం చేయలేదని. సర్వీస్ చేస్తు న్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించం డని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం కరీంనగర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్ధంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరగడం




లేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేక పోతున్నారన్నారు. ట్రస్మా తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

---

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ ప్రతిష్ట, కళ్యాణం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ మండలం లోని బొమ్మకల్ గ్రామంలో ఈ రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ ప్రతిష్టపన జరిగింది. శ్రీ రేణుక ఎల్లమ్మ – మునిరాజు కళ్యాణంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, తిమ్మాపూర్ మండలం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గోపాగోని నవీన్ గౌడ్, కరీంనగర్ మండలం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుస శ్రీనివాస్ గౌడ్ పాలుగొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీని దారిసించుకోవడం జరిగింది. మూడు రోజులనుండి జరుగు చున్న శ్రీ రెనుక ఎల్లమ్మ తల్లీ ప్రతిష్ట సందర్భంగా హెూమం, సుదర్శన యాగం, పూజలు, ఈ రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ ప్రతిష్టపన, కళ్యాణం అంగరంగా వైభావంగా ఘనంగా జరిగింది, గౌడ సంఘాల కుటుంబాలు, గ్రామ ప్రజలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కులగణన సర్వే చేసుకొని వారికి మరోఅవకాశం

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో కులగణన సర్వే చేయించుకోని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్వే జరిగినప్పుడు అందుబాటులో లేని వారికి సర్వే చేసుకొనెందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోఅవకాశం అందించిందని అన్నారు. దీనికి గాను టోల్ ఫ్రీ నెం. 8712037400కు కాల్ చేసి వారి చిరునామా తెలిపినచో సంబంధిత అధికారిని పంపించి సర్వే నిర్వహిస్తామని కమిషనర్ మొహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 26 వరకు ఉంటుందని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**



బాల, బాలికల్లో కంటి చూపులో ఎలాంటి సమస్యలు ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ రావు, ఏవో డాక్టర్ నారాయణ రెడ్డి, ఆర్బిఎస్కె సిబ్బంది, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పిఏసిఎస్‌ను సందర్శించిన హిమాచల్ బృందం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర బ్యాంక్ అధికారులు 25 మంది సభ్యులు గల బృందం సోమవారం సందర్శించింది. సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ బృందానికి సొసైటీ పనితీరు రైతులకు అందించే సేవలను గురించి వివరించారు. వ్యవసాయ రుణాల రికవరీ 100 శాతం చేస్తున్నామని, ఇతర రుణాలు 85 శాతం వరకు రికవరీ చేశామని తెలిపారు. అలాగే సొసైటీ సభ్యులకు 10 శాతం డివిడెండ్ అందిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీసీ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డైరెక్టర్లు కళ్లెం లక్ష్మారెడ్డి, బండారి కొమురయ్య సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది..

**- పట్టబదులు కాంగ్రెస్ అభ్యర్థిని ఆశీర్వదించాలి - ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలో ని స్వరూప గార్డెన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టబదుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డీఎస్సీ నిర్వహించగా, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక 10 సంవత్సరాల కాలం లో కూడా డీఎస్సీ వెయ్యలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 55 వేల ఉద్యోగాలు కల్పించామని తెలియజేశారు. పెద్దపల్లి పట్టణంలో రూరల్ టెక్నాలజీ లో భాగంగా ఐటీ పార్కు ఏర్పాటు కోసం పది ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు.



ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థుల నైపుణ్యం పెంచేందుకు టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 200మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అనేక సంవత్సరాలుగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు లేవు. కానీ ఏడాది కాలంలోనే పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు కల్పించినందుకు టీచర్లు నరేందర్‌రెడ్డికే ఓటు వేసి మద్దతు తెలుపుతారని నమ్మకం ఉందని మంత్రి అన్నారు. జీవో నెంబర్ 317కింద ఎవరు ఐతే ఇబ్బందిపడినారో, వారికి న్యాయం చేస్తామని మ్యానిఫెస్టోలో చెప్పాం. దానికి అనుగుణంగా మంత్రి రాజనరసింహ ఆధ్వర్యంలో సబ్‌కమిటీ ఏర్పాటు చేసి, రాష్ట్ర పరిధిలో ఉన్న అధికారాల మేరకు స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ ఆధారంగా బదిలీలు చేశామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం ఆధారంగా, ఇష్టారీతిన జోన్స్ ఏర్పాటుతో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. ఉద్యోగాల సమస్యల పరిష్కారం కోసం 317 జీవోకు రాజ్యాంగ సవరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దానికి బీజేపీ ప్రభుత్వం నాయకులు సహకరించాలని మంత్రి కోరారు. బీసీ జనాభా వాటా ప్రకారం వారికి అవకాశాలు కల్పించే ఉదుకు కులగణన సర్వే నిర్వహించాం. ఏ రాష్ట్రంలో చేయని విధంగా 1931 తరువాత దేశంలోనే మొదటి సారిగా రాష్ట్రంలో బీసీల లెక్కలను తీశామన్నారు. బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయం



చేయాలన్నారు. చివరి ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే విజయ రమణ రావు గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ , ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 22 నుండి కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -తేమ 12 శాతం లోపు ఉన్న కందులకు 7550 రూపాయల మద్దతు ధర**

**-కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఫిబ్రవరి 22 శనివారం నుంచి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1129 ఎకరాలలో కందుల సాగు జరిగిందని, మొత్తం 6 వేల 211 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అన్నారు.ఐకెపి కేంద్రాల ద్వారా గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట, చందుర్తి మండలాల్లో ఐకెపి కేంద్రాల మిగిలిన చోట్ల పి.ఏ.సి.ఎస్. కేంద్రాల ద్వారా కందుల కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలంలో



కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులు నిర్ణయించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కందుల కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి సమీప గోడౌన్లకు కందుల తరలింపు కోసం రవాణా కొరకు టెండర్ ల ద్వారా అవసరమైన వాహనాలు అందుబాటులోకి పెట్టాలని, కందుల కొనుగోలు కు అవసరమైన గన్నీ బ్యాగులు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు, టార్పాలిన్ లు, ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలో చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కందులు కొనుగోలుకు సంబంధించి కనీసం మద్దతు ధర, పంట నాణ్యత పరిశీలన,12 తేమ శాతం , ఇతర నాణ్యత ప్రమాణాలపై అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమం మంగళవారం నుంచి అందించాలని, ఫిబ్రవరి 22 శనివారం నుంచి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.తేమ 12 శాతం లోపు ఉన్న కందులకు రూ 7550 రూపాయల మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని, కందుల పంట సంబంధించి అవసరమైన నాణ్యత ప్రమాణాలను రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా తెలంగాణ చౌక్ లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో 71వ జన్మదినంను పురస్కరించుకొని 71 కేజీల భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ, పూల పండ్ల మొక్కల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శాసనసభ్యులు గంగుల కమలాకర్, కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లుజివి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి మహేష్, కొత్తపల్లి మండలం బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారం శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాం త్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సొహెల్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్



ఇంచార్జీలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# సబ్సిడీలో ట్రాక్టర్లు ఇప్పిస్తామంటూ మోసం చేసిన ముఠా

**- అమాయకపు రైతుల నుంచి లక్షలు కాజేసిన వైనం**

**- జగిత్యాల డిఎస్పి రఘు చందర్**

**సూర్య పెగడపల్లి**



రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్లు ఇప్పిస్తామని మోసం చేసి లక్షలు కాజేసిన ముఠా పట్టుకున్నట్లు జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలకు చెందిన చంద్రమౌళి, బతికపల్లి గ్రామానికి చెందిన మన్నే మల్లేశం, చింతకింది కిషోర్ లు కలిసి NAPS అనే సంస్థ ద్వారా రైతులకు 40% పర్సెంట్ సబ్సిడీ క్రింద ట్రాక్టర్లు ఇప్పిస్తామని బత్కేపల్లి, నందగిరి గ్రామంలోని ఆరుగురు అమాయ కపు రైతులను నమ్మించి వారి వద్ద నుంచి దాదాపు 36 లక్షల రూపాయలను వసూలు చేసి అందులోంచి 10 లక్షల వరకు డౌన్ పేమెంట్ చెల్లించి గంగాధర లోని శ్రీ వేంకట సాయి ఎంటర్ప్రైజెస్ జాన్ డియర్ ట్రాక్టర్ షోరూం ట్రాక్టర్లు ఇప్పించి, అమాయకపు రైతులకు తెలియకుండా సబ్సిడీ కోసమని వారి సంతకాలు తీసుకొని ఈఎంఐ కట్టుకునే విధంగా రూపొందించారు. ముగ్గురు కలిసి మిగిలిన 26 లక్షల రూపాయలను తలో కొంత మొత్తంలో తమ సొంత అవసరాలకు వాడుకొని రైతులను మోసం చేసినట్లు తెలిపారు. గతంలో కూడా చంద్రమౌళి పై మంచిర్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యిందని, రైతులను మోసం చేసినందుకు ట్రాక్టర్ షోరూం పై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు సోమవారం అరెస్టు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, పెగడపల్లి ఎస్సై రవికిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

**- పట్టించుకోని అధికారులు**

**- అవస్థలు పడుతున్న వాహనదారులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేట ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుండడంతో గ్రామస్తులు వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మల్కపేట ప్రధాన రహదారి పై కల్వర్టు వద్ద మల్కపేట రిజర్వాయర్ సీపేజ్ వాటర్ పారితుండడం తో ఆ నీటిలో డ్రైనేజీ మురుగు కలిసి మురుగు నీరు పారుతుంది. ఈ దారి గుండానే మండల కార్యాలయానికి అధికారులు ప్రయాణిస్తారు.అయినా దీనిని పట్టించుకోకపోవడం పై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మురుగునీరు పారుతుండడంతో దోమలు, లార్వాలు అధికమై ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉందని,ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,వాహనదారులు కోరుతున్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయని పోలీసు శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా ఆర్మ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకీఉద్దీన్ కి హెడ్ కానిస్టేబుల్ ను%శీ%డి ఎ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ తకీఉద్దీన్ కి పదోన్నతి చిహ్నం స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన వారు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కేసీఆర్

**- ఆ మహానుభావుడిని ముఖ్యమంత్రి చేయడమే బర్త్ డే గిఫ్ట్**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

సూర్య-గోదావరిఖని

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని స్వప్నించి, 25 సంవత్సరాల పాటు తెలుగు రాజకీయాలను శాసించి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కేసీఆర్ అని రామగుండం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ప్రపంచ చరిత్రలో అరుదైన మహా నాయకులు కేసీఆర్ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు 71వ జన్మదినం సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో చందర్ పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 71 మంది రక్తదానం చేయగా, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మెక్కలను పంపిణీ



చేసి సత్కారం చేశారు. ఈశ్వర కృష ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అలాగే పట్టణంలోని జయదుర్గదేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కోట్ల గొంతుకలను ఏకం జేసి సబ్బండ వర్గాలతో జట్టుకట్టి దాస్య శృంఖలాలు తెంపి విజయ బావుటా ఎగర వేసిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా 60 లక్షల మంది గులాబీ దండు సైనికులు పని చేయాలని, ఇదే ఆ మహానుభావుడికి ఇచ్చే బర్త్ డే గిఫ్ట్ అని చందర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, బాదె అంజలి, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, పి.టి స్వామి, గోపు అయిలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చే వేణు, చల్లా రవీందర్ రెడ్డి, మెతుకు దేవరాజ్, దొమ్మేటీ వాసు ఇరుగురాళ్ల శ్రావణ్, బండారి ప్రవీణ్, యాసర్ల రాజ్ కుమార్ ఇలియాస్ తిమోతి, అతహరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కేసీఆర్ 71 వ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో 71 సంఖ్య వచ్చినందుకు గాను వండర్ బుక్ వరల్డ్ రికార్డులో ఈ సేవ కార్యక్రమాలకు చోటు లభించింది.

## బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

సూర్య, కోరుట్ల టౌన్



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మేడిపల్లి విడ్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్, విద్యాలక్ష్మి పోర్టల్, సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్ట్, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్పి ఎస్ వాత్సల్య, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పీఎంఈజిపి తదితర అంశాల పట్ల వీడియోల రూపంలో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్, మహేష్,



పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలో హుజురాబాద్‌కు రెండవ స్థానం

సూర్య, హుజురాబాద్



ఇటీవల బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలలో హుజురాబాద్ ఫుట్ బాల్ జట్టు రెండో స్థానం పొందింది. రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడల్లో 8 జట్లు పాల్గొనగా ఫైనల్ పోటీలో ప్రథమ స్థానం డోర్నకల్ ఉండగా ద్వితీయ స్థానం హుజురాబాద్ జట్టు పొందింది. కాగా హుజురాబాద్ ఫుట్ బాల్ జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందడం పట్ల క్రీడాకారులు కొలిపాక శ్రీనివాస్, బండ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ లు ఫుట్ బాల్ క్రీడాకారులు సాయి, రాకేష్, అనిల్, శ్రీరామ్, ఇర్ఫాన్, అభి, జై, జానీ, టింకు, వెంకీ, చింత హనీష్ చంద్రలను అభినందించారు.

## విభావరి సంబరాల్లో పాల్గొన్న వికాస్ విద్యార్థులు

**- ఉత్తమ ప్రతిభా అవార్డులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం**

సూర్య కొత్తపల్లి




కొత్తపెల్లి మండలం లోని బావు పేట్ లో గల వికాస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హైదరాబాదులో జరిగిన సంగీత విభావరి సంబరాలు పాల్గొని సత్తా చాటారు. వారికి ఉత్తమ ప్రథమ బహుమతులు అందజేశారు. వారిని వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుమతులు గెలుపొందిన వారు ఆర్ పల్లవి, ఎల్ మహేశ్వరి, కే సాహితీ, కే సాన్విత, ఎన్ ఆరాధ్య, జి విష్ణుప్రియ, పి వేదశ్రీ, విదక్షిత, ఈ రుషిత, ఎన్ అక్షర, 10 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించినట్లు ప్రిన్సిపల్ రాచమల్ల శారద తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

సూర్య ధర్మారం



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ ధర్మారం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ మాట్లా డుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాను సారం బిఆర్ఏస్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడా రం, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకటరెడ్డి, మేడారం సింగిల్ విండ వైస్ చైర్మన్ సామంతుల రాజ మల్ల య్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పూసుకురి జితేందర్రావు, రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యులు కూసుకుని రామారావు, రైతు బంధు సమితి మండల మాజీ కన్వీనర్ పాకాల రాజన్న, మాజీ ఎంపీటీసీలు మిట్ట తిరుపతి తుమ్మల రాంబాబు దాడి సదయ్య, మండల మాజీ కోఆప్షన్ ఎండి రఫీ,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, మండల పార్టీ అనుబంధ శాఖ అధ్యక్షులు దేవి నలినీకాంత్, దేవి వంశీ కృష్ణ,గుజ్జేటి కనకలక్ష్మి, నందల మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్, గుర్రం తిరుపతి, కొత్త మోహన్, నాడేం శ్రీనివాస్, గంధం తిరుపతి,దేవి రాజేందర్, ఎండి ఆజం బాబా, బొలిశెట్టి సుధాకర్, పంజాల శ్రీనివాస్ మానుపాటి సాగర్, మహిళా కార్యకర్తలు ఆవుల లత, దేవి రేణుక, నెల్లి విజయ, కాంపెల్లి అపర్ణ, మార్క సంధ్య, ఈర్ల అనిత, మమత, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

సూర్యమల్యాల



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుక సందర్భంగా సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో కట్ చేసి మొక్కలు నాటారు అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు మధుసూదన్ రావు, సాగర్ రావు, మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, రవి వర్మ, గొడుగు కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, అనిల్ రెడ్డి, భూపతి రెడ్డి, మల్లారెడ్డి, హజార్ రియాజ్, సామల దేవరాజం, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దశరథం గంగాధర్ గౌడ్, మహేష్ గౌడ్, తిరుపతి గౌడ్, చిన్న దుర్గయ్య, మల్లారెడ్డి, అరుణ్, చందు, సంజీవ్, నర్సయ్య, గుడిసె రవి, పోచపల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

### నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లి

## ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్

సూర్య-గోదావరిఖని



రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారుల వద్దకు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు స్వయంగా వెళ్లి ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులకు ఆయన సూచించారు. కొన్ని ఫిర్యాదులపై సీపీ అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి పరిష్కరించడం కనిపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలు పొందాలని చెప్పారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీసులు పని చేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు.

## చింతకుంటలో యువకుడి ఆత్మ హత్య

సూర్య - కథలాపూర్



మండలంలోని చింతకుంట గ్రామంలో మంతెన ప్రవీణ్ 16 అనే యువకుడు తన ఇంట్లో సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. మృతుని తల్లి మంతెన మంజుల మృతిపై అనుమానాలు ఉన్నాయని పిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## అంజన్న ఆలయంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రత్యేక పూజలు

సూర్య మల్యాల



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుక సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సోమవారం కేసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, పోతారం నూకపల్లి, సింగల్ విండో చైర్మన్‌లు సాగర్ రావు, మధుసూదన్ రావు, ముత్తంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను చెన్నమనేని పరామర్శ

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం వెంకట్రావుపేటకు చెందిన కదిరే శ్రీనివాస్ గౌడ్ ఇటీవల కాశీలో మృతి చెందగా, నిజామా బాదులో పాలకుర్తి శ్రీనివాస్ తల్లి మృతి చెందగా బాధిత కుటుంబాలను సోమవారం బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చేన్నమనేని వికాస్ పరా మర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట మాజీ జడ్పీ టీసి పల్లం అన్నపూర్ణ, నాయకులు బైరగోని సురేష్ గౌడ్, బిజెపి నాయ కులు తదితరులు ఉన్నారు.

## ఆనంతారం హై స్కూల్ విద్యార్థినిలకు కరాటేలో పథకాలు

సూర్య, ఇల్లంతకుంట



మండలంలోని ఆనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు 3 రకాల పథకాలు సాధించినట్లు ప్రకదానోపాధ్యాయులు సత్యనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు.ఆదివారం జిల్లా స్థాయిలో నిర్వహించిన కుంపు స్పేరింగ్ పోటీల్లో సి హెచ్ రసన్య బంగారు పథకం, జె.వర్షిత, పి. మౌనికలు రజితం పథకాలు, సిహెచ్ తేజస్విని కాంస్య పథకం సాధించినట్లు, అందుకు కరాటే మాస్టార్ పెద్ది రాజు శిక్షణలో ఈ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు వున్నారు.

# తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఆస్తిని కాజేసిన ఘటనలో ఆరుగురి పై కేసు నమోదు

## - ఇద్దరి అరెస్ట్ - కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఆస్తిని కాజేసిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసి.. ఇద్దరిని అరెస్ట్ చేశామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ ఫార్చ్యూన్ మెజెస్టిక్ అపార్ట్మెంట్‌కు చెందిన జోరేపల్లి క్రిష్ణకుమారి (77) భర్త సుబ్బరెడ్డి. వారికి ఒకకొడుకు హైదరాబాద్ హైటెక్స్ కి చెందిన జోరేపల్లి ప్రదీప్ రెడ్డి (51), కూతురు సుచరిత (53) (అమెరికాలో నివాసం) ఇద్దరు సంతానం ఉన్నారు. తన భర్త సుబ్బారెడ్డి కరీంనగర్ లో గ్రానైట్, ఇతర వ్యాపారాలు చేస్తూ వచ్చిన ఆదాయంతో కరీంనగర్ చుట్టు పక్కల పలు చోట్ల భూముల కొనుగోలు చేసారు. 2014 అనారోగ్య కారణంగా తన భర్త సుబ్బారెడ్డి మరణించాడని అయితే హైదరాబాద్ అడ్రస్ ద్వారా బాధితురాలైన జోరేపల్లి క్రిష్ణకుమారి (77) మరణ ధ్రువీకరణ పత్రం పొందింనది. తరువాత కొంతకాలానికి తన కుమారుడైన హైదరాబాద్ హైటెక్స్‌కి చెందిన జోరేపల్లి ప్రదీప్ రెడ్డి (51), తన తండ్రి సంపాదించిన ఆస్తిని ఒక్కడే కాజేయాలని దురుద్దేశంతో బాధితురాలి ఇంటికి వచ్చి ఇంట్లో ఐటీ దాడులు జరగబోతున్నవని ఆస్తులకు సంబందించిన మరియు తండ్రి మరణ ధ్రువపత్రము, ఫ్యామిలీ ధ్రువ పత్రాలు అన్ని వెంట ధ్రువపత్రాలు తీసుకుని వెళ్లాడని బాధితురాలు తెలిపింది. వాటిని ఆధారంగా చేసుకుని కరీంనగర్ మరియు చుట్టు ప్రక్కల తన తండ్రి సంపాదించిన ఆస్తులను తన చెల్లికి తల్లికి చెందకుండా కాజేయాలని దురుద్దేశంతో కరీంనగర్‌లోని చైతన్యపురికి చెందిన ఇంటి నెంబర్ 2-10- 1760 తప్పుడు చిరునామాలో వుంటునట్లుగా సృష్టించి,ఫ్యామిలీ ధ్రువ పత్రము నుండి తన సోదరి అయిన సుచరిత (53) (అమెరికాలో నివాసం)ను తొలగించి మరొక తండ్రి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం



కరీంనగర్ తప్పుడు చిరునామాతో సృష్టించి వాటిని వుపయోగించి నిందితుడైన తన కుమారుడు, బాధితురాలికి తెలియకుండా సుల్తానాబాద్‌లో గల 2 ఎకరాల 11 గుంటల భూమిని కాజేయడమే గాక తమకు గల గ్రానైట్ క్వారీ లీజును సైతం పూర్తిగా యాజమాన్యపు హక్కులు పొందగలిగాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు నిజమేనని తేలినందున ప్రధాన నిందితులైన జోరేపల్లి ప్రదీప్ రెడ్డి (51) మరియు అతని స్నేహితుడైన సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలను సోమవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ, ఇతర శాఖల అధికారులపై ఇంకా విచారణ కొనసాగుతున్నదని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ తెలిపారు.

# రెండు మండలాలలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణి చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం అలుపెరగని పోరాటం సాగించిన ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లపాటు అధికారంలో ఉండి ప్రజల సంక్షేమం, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. అంతకు ముందు ఆసుపత్రి



ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టె భూమయ్య, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఏ. ఎం. సీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు రాచకొండ రవి, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, దండే కిషన్, బొల్లపెల్లి శంకర్ గౌడ్, బైరి అంజయ్య గౌడ్, కుంభం శ్రీనివాస్, సుధాకర్, ఆకుల రమేష్, తోట రాజ్ కుమార్, ఎలాబోయిన రామ్మూర్తి, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కేక్ కటింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాపతి శేఖర్,బురుగు రాజు గౌడ్, బొంకూరు పోచం కొలిపాక సత్తయ్య, మల్యాల మోహన్, మెట్టు కిష్టయ్య, గంట తిరుపతి రెడ్డి, ఒడితల రవి, చిందం శ్రీనివాస్, రేండ్ల రమణయ్య, మల్యాల పరశురాం, బూడిది సదానందం పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణాకు దేశ చిత్రపటంలో అగ్రస్థానం

## - తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటాండ్లు
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
## - మంథనిలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మంథని**

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బారత దేశ చిత్రపటంలో అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకులు కేసీఆర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంథని పట్టణంలోని ముక్తి ఆశ్రమ ఆవరణలో మొక్కలునాటిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కేసీఆర్ ఉద్యమంతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, అలాంటి స్వరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారని అన్నారు. ఈనాడు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండటానికి కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రమే అనే విషయాన్ని



ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అయితే బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దాలనే కేసీఆర్ కలలు మధ్యలోనే ఆగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు సైతం శోక సముద్రంలో మునిగిపోయారని ఆయన వాపోయారు. కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. అలాంటి మహ నాయకుడు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, ఆయన స్థాపించిన పార్టీలో పనిచేయడం అదృష్టంగా బావించాలన్నారు. అలాగే కేసీఆర్ కన్న కలలను సాకారం చేయాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని, మళ్లీ కేసీఆర్ పాలన వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన వచ్చే వరకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మంథని నియోజకవర్గ ప్రజలపక్షాన కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ మల్లికార్జున స్వామికి ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం మారుపక గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ, పట్నం, బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యే క పూజలు నిర్వహించారు.

# భారతరత్న వాజ్ పేయి శతజయంతి స్మృతిపథంగా రక్తదాన శిబిరం

**సూర్య మంథని**



భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా మార్చి 11 వ తేదీన రక్తదాన శిభిరం మంథని లో నిర్వహించడం జరుగుతుందని విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతీ అన్నారు.సోమవారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో రక్తదాన సిబిర ని సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో లోగడ 56 సార్లు రక్త ప్లదానం చేసిన పోతరవేణి క్రాంతి కుమార్‌ను ఘనంగా సత్కరించారు. మార్చి 11వ తేదీన శతాధీక దాతల సౌజన్యముతో రక్తదానం చేయనున్నామన్నారు. ఇందులో వాజ్ పేయి అభిమానులు ముందు నిలవాలని వక్తలు పిలుపునిచ్చారు.మంథనీ ప్రభుత్వ హాస్పిటల్ లో రక్త స్వీకరణ, సేకరణ తగు ఎర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాజకీయాలకతీతం గా కొనసాగే ఈ రక్తదాన శిభిరంలో పాల్గోన దలచిన ప్రదాత లు తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ కోరారు. రక్త దాతలకు మౌలీక సదుపాయం ప్రభుత్వ పరంగా బ్లడ్ బ్యాంకు ఏమర్జేన్సీలా వారికి సహాకరించే లబ్ది, సౌజన్యం ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటల్ శతజయంతి ఉత్సవాల నిర్వహాక సమితి భాధ్యులు కొండపాక సత్య ప్రకాష్, భోగోజు శ్రీనివాస్, నారమల్ల క్రిష్ణ, సబ్బని సంతోష్,మాధుకర్ రెడ్డీ, బుచ్చయ్య గౌడ్, కనుకుంట్ల స్వామి, రామడుగు మారుతీ, గర్రెపల్లి వెంకశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నర్సరీ కార్మికులకు అన్యాయం చేస్తున్న కాంట్రాక్టర్లు యజమాన్యం

## - యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణిలో పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు మార్చి నుండి కనీస వేతనాలు, సీఎంపిఎఫ్ బోనస్, వైద్యం, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్ జి త్రీ నర్సరీలో సోమవారం జనరల్ బాడీ నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్తంగా పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు ఎలాంటి కనీస వేతనం, పిఎఫ్, బోనస్ వైద్యం చట్టబద్ధ హక్కులు అమలు కాక శ్రమ దోపిడికి గురి అవుతున్నాని ఆరోపించారు. కాబట్టి సింగరేణిలో ఒకే పనికి ఒకే పద్ధతి వేతనం అమలు కాక ఈ కార్మికులు మోసపోతున్నారు. దీనికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటలు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఈ కార్మికులకు యాజమాన్యం మార్చి నుండి జీవో ప్రకారం వేతనాలు, బోనస్, పిఎఫ్, వైద్యం, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు, హైదరాబాద్ సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం నీ హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాణి, పద్మ, తారమ్మ, జి లక్ష్మి, శారద, కోమల తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం

## - ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య సెంటనరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రధాన మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని బీఆర్ఎస పార్టీ సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా రామగిరి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ టీబీజీకేఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉన్నారని, ఈనాడు మళ్లీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల కష్టాలు, బాధలు తెలిసిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని, ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యాయులు నాగేలి సాంబయ్య,మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఆశా కుమారి, మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి,మాజీ ఎంపీటీసీ దర్ములా రాజా సంపత్,గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, బత్తిని ప్రశాంత్, నాయకులు. గౌతమ్ శంకరయ్య,అసం తిరుపతి, దేవా శ్రీనివాస్, గాజుల ప్రసాద్,రొడ్డ శ్రీను,యాకుబ్,కాటా అనిల్,కుమార్ యాదవ్,ఉదయ్, సతీష్,గుండం రవి,మహిళలు మైదం స్వప్న,అశ్విని,స్వాతి పాల్గొన్నారు.

# బహ్రెయిన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య -కోరుట్ల**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ ఆధ్వర్యంలో బహ్రెయిన్‌లోని అండాలస్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్ అధ్యక్షతన కేక్ కట్ చేశారు.ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యమ సమయం నుంచి నేటి వరకు కేసీఆర్ వెంట ఎలా ఉన్నామో, భవిష్యత్తులో కూడా వారి వెంటే ఉంటామని రాధారపు సతీష్ కుమార్ తెలిపారు. అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో మాట ఇవ్వకపోయినా నిరుపేద జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపి రైతుబంధు, రుణమాఫీ కోసం రైతుల ఖాతాల్లో రూ. లక్ష కోట్లు వేసిన ఘనత



కేసీఆర్ ప్రభుత్వానిది. అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన ఏకైక నాయకుడు కేసీఆర్. ప్రజాపాలన అంటే నిర్బంధాల పాలనా అయింది. పాలన చేతగాక, కేవలం ప్రజల దృష్టి మార్చేందుకు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఓవైపు తెలంగాణలో కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయాలని ప్రజలు రోడ్డెక్కుతుంటే మరోవైపు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లినట్టు చరిత్రలో లేదని తెలిపారు.ప్రజాపాలన అంటే నిర్బంధాల పాలన అయింది. తెలంగాణ చరిత్ర మార్చిన ఉద్యమ నాయకులు కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వెంటనే భేషరతుగా వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, లేకుంటే తెలంగాణ సమాజమే తగిన గుణపాఠం చెబుతుంది. కుట్ర పూరితంగా కులగణన చేశారు. కులగణనను మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా వున్నారు. కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు, చెన్నమనేని రాజేందర్ %శ్రీ%, ఉత్కం కిరణ్ గౌడ్, చిలుకూరి రాజలింగం, తిప్పారవేణి శ్రీనివాస్, దేవదాస్, కొడారి రాజేందర్, జాడి వెంకటేష్, చిన్న గంగారాం, చివేరి రాము బీఆర్ఎస్ నాయుకులు హాజరైన వారిలో వున్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో వివేకానంద చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల భరాస పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ పంపిణీ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు,ఉప్పు రాజయ్య,అరకిల్ల మహేందర్, గంధం తిరుపతి, కొమ్ము సంజీవ్ విలాసాగరం శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గల్ఫ్ మిత్రులు.

**సూర్య సారంగాపూర్**



మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ అనే యువకుడు దుబాయ్ దేశంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన చెకుట శేఖర్ యాదవ్ దుబాయ్ దేశంలోని తన అన్న చేకూట మోహన్ యాదవ్ కు వివరించగా వారి రూమ్మేట్స్ మైదవేణి శివ, రోడ్డ మహేష్, పొట్ల చెర్ల రణధీర్, పరస గణేష్, కుడుకల రమేష్, రాజేందర్ ,లవ కుమార్ అందరూ కలిసి మానాల అశోక్ కుటుంబానికి తమ వంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. మోహన్ యాదవ్ వారి రూమ్మేట్స్ పంపిన 50 వేల రూపాయలను సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని మానాల అశోక్ భార్య లక్ష్మి కి అందించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమంలో పాలుప0చుకుంటూ ముందు ఉండడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండలం యూత్ ప్రధాన కార్యదర్శి చేకూట శేకర్ యాదవ్, రాస మల్ల రాకేష్, కొక్కు ఉపేందర్ ,స0బ గంగమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించి మానాల అశోక్ కుటుంబాన్ని ఆదుకున్న గల్ఫ్ మిత్రులను పలువుల పలువురు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను సోమ వారం తెలంగాణ రాష్ట్ర తొలి మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి కలిశారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



## పన్నుల వసూళ్లలో జమ్మికుంట రాష్ట్ర స్థాయి మొదటి స్థానం

**సూర్య జమ్మికుంట**

రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.డిమాండ్ 315.50 లక్షలు, వసులు 258.70 లక్షలు , 82% సోమవారం వరకు వసులు ఆయనవి. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, వాణి, సి స, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**సూర్య ఎండపల్లి**



ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కాలు జారి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శానబండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు శాన బండ గ్రామానికి చెందిన కడారి లచ్చయ్య (48) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు అందులో భాగంగానే ఆదివారం రోజున వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో ఉప్పు బాబన్న కు చెందిన చింత చెట్టు ఎక్కి కాయలు తెంపే క్రమంలో ప్రమాదవ శాత్తు కాలూ జారీ కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయని గమనించిన స్థానికులు హుటా హుటిన కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.మృతుని భార్య కడారి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లబ్ది పొందాయని,ఆ దేవుని ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, కేక్ కట్ చేసి, పేద ప్రజలకు అన్నదానం చేశారు.అనంతరం హరిత తెలంగాణ లక్ష్యంగా పనిచేసిన కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు న్యాత సుధాకర్ పుల్లెల లక్ష్మణ్ గుడెల్లి ఆంజనేయులు ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీ లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఉప సర్పంచ్లు,వార్డ్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కోసం సుదర్శన హెూమం నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుదర్శన హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు లెక్క చేయకుండా ఢిల్లీతో పోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసిఆర్ గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఏదో రకంగా ప్రభుత్వ సాయం అందేలా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని గెలుపొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మరోసారి కేసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తుందని, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి శాలిని రెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

**సూర్య, వీణవంక**

సోమవారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్టును ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్ మోయిస్ బేగ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి పేరున ట్రస్టు ఏర్పాటు చేసి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించడం, గణితం, సైన్స్ సబ్జెక్టులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి వారిలో దాగిన జ్ఞానాన్ని వెలికి తీయడం అభినందనీయమని తెలిపారు. ఈరోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతాడని, విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, బాగా చదివి మంచి జిపిఏ తీసుకువచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఆరుగురు విద్యార్థులు పి. ప్రణీత, బి. శ్రీదేవి రెడ్డి, సిహెచ్. సిరి చందన, సిహెచ్. అభిరామ్, ఏ. వేదశ్రీ, కే. శ్రీజ లకు శంకర్ నారాయణ డిక్షనరీలు, మెమొంటోలు ప్రిన్సిపాల్ చేతుల మీద అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ స్వప్న, ఏ. బాలయ్య, ఎస్. శ్రీనివాస్, ఎం. సత్యసాగర్, వి. సంపత్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పోరాటం చిరస్మరణీయం

## - చందుర్తిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**సూర్య చందుర్తి.**

నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు స్వరాష్ట్రం కోసం కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య అన్నారు.కెసిఆర్ జన్మదిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల కబంద హస్తాలలో చిక్కిన తెలంగాణ తల్లికి విముక్తి కల్పించిన ఘనత కేసిఆర్ దే అని అన్నారు.కాగా మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి కేసీఆర్ పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు,ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్లు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు చంటి బాబురావు, బైరగోని రమేష్, దుమ్మ అంజయ్య, లింగంపల్లి కరుణాకర్, లకావత్ శత్రులాల్, అంబీరి నరేష్, పెగ్గర్ల రమేష్ రావు, కొమ్ము రమేష్, బత్తుల కమలాకర్, మాదాస్ ప్రసాద్, ఎండి ఇస్మాయిల్, అట్టేపల్లి భూమయ్య, రాపెల్లి గంగాధర్, తుత్తల పరుశు రాం, మల్యాల గంగ నరసయ్య, కొండ లక్ష్మణ్, దారం బాల్రెడ్డి, చిలువేరి రవి మెరుపుల గంగాధర్, పోతరాజు నగేష్, గుడిసె రమేష్, చల్ల శ్రీనివాస్, ఎండి సమీర్, వరికెల శ్యామ్ రావు, కపిల శంకర్, ముద్దసాని వెంకటేష్, అజ్మీర చంద్రు నాయక్ పూల్ సింగ్ ఆకుల ఎల్లయ్య, భూతల రాకేష్ అమరబండ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**సూర్య చందుర్తి.**



గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కమరాతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బీర్ల పూజారుల ఆశీర్వచనాలు పొందారు. మండలంలోని ఆశిరెడ్డి పల్లె అనుబంధ గ్రామమైన గొల్లపల్లి గ్రామంలో గత గురువారం నుండి బీరప్ప కమరాతి కళ్యాణ మహోత్సవాన్ని గొల్ల కురుమలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారికి బోనాలు సమర్పించి సోమవారం యాటలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గొల్ల కురుమల కులదైవం ఆరాధ్య దైవం అయిన బీరయ్య కమరాది కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి, నాయకులు ,అంచ రాంరెడ్డి, గొట్టె ప్రభాకర్,యాదవ సంఘం అధ్యక్షులు బొజ్జ గంగయ్య , ఉపాధ్యక్షులు బొజ్జ రాములు,బొజ్జ రాజయ్య, దేవయ్య,దేవరాజు, గంగా తిరుపతి, అనిల్, లింగయ్య ,మోహన్,మల్లన్న యూత్,శ్రీకృష్ణ యూత్ సభ్యులు,యాదవ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 17.17.17 పేరుతో...నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి...

**-సుందరం పౌండేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**-తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పుట్టిన రోజును గుండెల్లో గుర్తు పెట్టుకోవాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండల కేంద్రంలో గల కేశవ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17 ను పురష్కరించుకుని సుందరం పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల వెంకట స్వామి ఆధ్వర్యంలో మండలంలోని 9 గ్రామ పంచాయతీల పరిధిలోని 17 మంది నిరుపేద మహిళలకు 25 కేజీ ల బియ్యం బస్తాతో పాటు 17 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు ? 48,450 ల విలువ గల సరుకులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బోనాల వెంకట స్వామి మాట్లాడారు. మహనీయులైన మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల పుట్టినరోజులు ఎలా గుర్తు పెట్టుకుంటామో.. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహనీయుడైన కేసీఆర్ పుట్టినరోజును కూడ మనం గుండెల్లో గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక పై కూడ ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజున ఒక కొత్త కార్యక్రమంతో సుందరం పౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగ పడే విధంగా కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. అంతకు ముందు నిరుపేద మహిళలు, సుందరం పౌండేషన్ సభ్యుల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, కామ సంతోష్, కురుమిళ్ల ప్రశాంత్, జంగపల్లి లక్ష్మణ్ లతో పాటు నిరుపేద మహిళలు పాల్గొన్నారు.

## గౌడ నిత్యాన్నదాన సత్రం శాశ్వత డైరెక్టర్ గా బల్ల విశ్వేశ్వరయ్య

**సూర్య వేములవాడ:**



వేములవాడ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్ర, భవన ట్రస్ట్ శాశ్వత డైరెక్టర్ గా బల్ల విశ్వేశ్వరయ్య గౌడ్ ను నియమించినట్లు శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదానం సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని సోమవారం సత్ర భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం, భవన ట్రస్టు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనం గౌరవ అధ్యక్షులకు తల్వార్ సుమన్ కు, సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సత్రం అధ్యక్షులు మాట్లాడుతూ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనంలో సుమారుగా1, 620 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఆయన విన్నవించారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిది .లో అన్నదాన సత్ర భవనం నెలకొల్పడం, దాతలు సహకారంతో నిత్యం అన్నదానం కార్యక్రమం, అలాగే రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం సత్రంలో వసతి గదుల సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ లో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో సోమ వారంప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ పిల్లలకు, తల్లిదండ్రులకు ప్రత్యేకమైనటువంటి ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, కానీ శ్రీ చైతన్య వేములవాడ స్కూల్లో ప్రీ ప్రైమరీకి సంబంధించిన పిల్లలు వారి తల్లిదండ్రులు ఆటలో పాల్గొనడం చాలా మంచి ఆలోచన చేసినందుకు శ్రీ చైతన్య యాజమాన్యాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మానసికంగా శారీరకంగా పిల్లలు తయారవుతారని, ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ మమత, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవళిక,రజిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ హరీష, పిఈటి సుధాకర్, మారుతి, ఏవో సుధీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అప్

## ఉప్పట్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మంథని రూరల్**

మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దిన వేడుకలను గ్రామ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మినీ వాటర్ ఫ్రిజ్ను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేతుల మీదుగా అందజేశారు. వేసవికాలంలో విద్యార్థుల దాహర్తీ తీర్చేలా మినరల్ కూల్ వాటర్ అందించేలా ఫ్రిజ్ను అందించాలనే ఆలోచన అభినందనీయమని స్థానిక నాయకులను కొనియాడారు. అనంతరం గ్రామంలో ప్రధాన కూడలిలో బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.









## సింగరేణిలో పలువురు జీఎంలను బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణిలో పలువురు జీఎంలను బదులు చేస్తున్నట్టు బలరాం నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి ఏరియా జీఎం మునిగంటి .శ్రీనివాసు ను శ్రీరాంపూర్ ఏరియా కు, సిఎంసి కార్పొరేట్ లో చేస్తున్న ఎం.విజయ భాస్కర్ ను బెల్లంపల్లి ఏరియాకు, ఆర్ అండ్ డి కార్పొరేట్ జీ.ఎం మేకల కనుకయ్యను జీ.ఎం (క్వాలిటీ) కొత్తగూడెం రీజయన్ కు, అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు ను జీ.ఎం ఏపీఎగా పదోన్నతి కలిపించారు. ఏ.ఓ కే.కే గ్రూప్ మందమర్రి గా చేస్తున్న వి. రామదాసును జి.ఏం (బీ.డి) కార్పొరేట్ గా, జీడికె ఓసీపీ-3 అడిషనల్ జనరల్ మేనేజర్ గా చేస్తున్న సుంకరిమధుసూదన్ ను జీ.ఏం (జి.ఏం.సి) కార్పొరేట్ గా, ఎస్.టీ.పీ.పీ (జైపూర్) ఈ%డ%ఏం చేస్తున్న ఎన్.వి రాజశేఖర్ రావు ను జిఎం (మార్కెటింగ్), హైదరాబాద్ గా బదిలీలు చేయడం జరిగింది.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో తాడూరు చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగల మానస,మాజీ ఏఎంసీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు అంకారపు రవీందర్,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు,జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,వల కొండ వేణుగోపాలరావు,ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకరమణరెడ్డి ,బండి జగన్, కోడం సంధ్యారాణి,జక్కుల నాగరాజు యాదవ్,సీనియర్ నేతలు,మాజీ ప్రజాప్రతినిధులు,నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ ఆప్ లను ప్రమోట్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇంస్టాగ్రామ్ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ వేదికగా ఫేక్ అప్ లను ప్రమోట్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణం విద్యానగర్ కు చెందిన కంసాని ఆకాష్(23) అనే వ్యక్తి ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చేస్తూ రాజా గేమ్ అనే ఫేక్ ఆప్ లను ప్రమోట్ చేస్తూ ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నాడని సిఐ వెల్లడించారు. తను ప్రమోట్ చేసే యాప్ లలో గేమ్స్ ఆడుతూ సులభంగా డబ్బులు సంపాదించవచ్చునని యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆయన వెల్లడించారు. నిందితున్ని సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ తన ప్రకటనలో వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టించే పోస్టులు పెట్టినా, ఫేక్ యాప్ లను ప్రమోట్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ కృష్ణ హెచ్చరించారు.

## ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్.

**- మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్రం సాధన కోసం ప్రాణత్యా గానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కాల్వశ్రీరాంపూర్ బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదిన వేడుకలను మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిపిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, కూనారం సింగిల్విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు బండ రవీందర్ రెడ్డి, పుప్పాల నాగార్జున రావు, కామిడీ వెంకట్ రెడ్డి,గోనే శ్యామ్, జక్కే రవీందర్, బైరం రమేష్, ఓడ్నాల శ్రీనివాస్, గొడుగు మల్లయ్య, సారంగపాణి ,మాదాసి రామచంద్రం, మొగిలి తిరుపతి, తొట్ల సాయికుమార్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో చోటు ఉండాలంటే సంస్థ కోసం అహర్నిశలు కృషి చేయాలి

## - పదేళ్ల భవిష్యత్ కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి - లక్ష్యాల సాధన లో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి

## - ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్ల ముఖాముఖి సమీక్షలో సీ%డ%ఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు.



రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడ వచ్చన్నారు. ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) అయిత. మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ సీఎం కేసీఅర్ జన్మదిన వేడుకలు

## - భవిత కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ

**సూర్య - మానకొండూర్**

తెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఉద్యమ యోధుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యేడా. రసమయి బాలకిషన్ అన్నారు. ఉద్యమ నేత ప్రగతి ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి భారీ కి కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడారు. 10 ఏళ్ళ లో కేసీఆర్ చేసిన చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు తలుచుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో కెసిఆర్ జన్మదిన వేడుకలు పండుగలా జరుపుకుంటున్నారని చెప్పారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్నపూర్ణగా మలిచి, అన్నదాత˘లకు అపర భగీరథుడు కెసిఆర్ అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలు కేసీఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమానికి ముందుగా భవిత కేంద్రంలో చిన్నారులకు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, నాయకులు నెల్లి మురళి, రామంచ గోపాల్ రెడ్డి, శాతరాజు యాదగిరి, వాల ప్రదీప్ రావు, దండ బోయిన శేఖర్, పడాల సతీష్ గౌడ్, పిండి సందీప్, కిరణ్, అనిల్, తదితరులు ఉన్నారు.



# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీణవంక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేసిఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాయిశెట్టి లత – శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ మహేష్, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, పొదిల జ్యోతి రమేష్, అడిగొప్పుల సత్యనారాయణ, నరసింహారెడ్డి, భూమయ్య, కాసర్ల సుధాకర్, యాసీన్, మధుసూదన్ రెడ్డి, తిరుపతి, రాజయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన నాయకులు....**

తెలంగాణ జాతిపిత, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు నీల పున్నం చందర్, నాగిడి మధుసూదన్ రెడ్డి, మండల బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు బొబ్బల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్వి మండల నాయకులు చరణ్, సీనియర్ నాయకులు కాసర్ల సుధాకర్, బొబ్బల రాజిరెడ్డి, అంజి, టోని, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం గట్టుభుత్కూర్ గ్రామంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆరెస్ నాయకులు ఘనంగా జరిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కే చిత్రపటం ముందు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల విజేంధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు మల్లేశం బుర్ర లక్ష్మీనారాయణ బొల్లబత్తిని రాకేష్ చొక్కాల శ్రీనివాస బోయిని మునీందర్ ఏనుగుల పరశురాం రామంచా రమేష్ గోనెపెల్లి పరశురాం బొల్లబత్తిని సురేష్ బొడ్డు శ్రీనివాస్ నవీన్ ప్రసాద్ గుని గౌతం బాలకృష్ణ రాకేష్ ప్రసన్న పాల్గొన్నారు.



# ఘనంగా సిఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల,పట్టణ బి.అర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెంగాణా రాష్ట్ర ప్రదాత,తొలి ముఖ్యమంత్రి బి.ఆర్.యస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాయికల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమన్ దేవాలయంలో పూజలు నిర్వహించి,గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం సివిల్ హాస్పిటల్ వెళ్లి రోగులకు పండ్లు,బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్,మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ, మండల,పట్టణ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సాయి కూమర్,మండల సమన్వయ సమితి సభ్యులు కొల్లూరి వేణు,కంటే గంగారం, నాయకులు రాజేందర్ గౌడ్,యూత్ విభాగం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఎస్సి విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను,నాయకులు పెంద్రం శ్రీనివాస్,బాబా, సొహైల్, రమాపతి రావు,సంతోష్ రావు,బబ్లు, శ్రీనువాస్ రావు,వెంకటేష్ నాయక్,సత్యం గౌడ్,శివనీతి గంగారేడ్డి,ప్రతాప్ రెడ్డి,రొట్టే శ్రీను,లక్ష్మీ,రాజే ందర్, మోహిద్,ముదం శ్రీను,వేణు, రేండ్ల రాజం,కిరణ్ , గంగారెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, రాంరెడ్డి ,రాంచంద్రం, మహేష్,వినోద్,అజ్జు,మోహన్ నాయక్, శంకర్ నాయక్,గంగాధర్ నాయక్,ఆశలు, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీర్పూర్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసుకుని మిఠాయిలు తినిపించి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పేదవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొర సుమన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొలుముల రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను సైతం లెక్కచేయక ండా తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు నేటి యువతరానికి ఆదర్శప్రాయుడు మన కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదని అటువంటి మహానుభావుని జన్మదినం తెలంగాణ రాష్ట్రానికి ఒక పండుగ లాంటిదని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోరుకునే ఏకైక నేత కేసీఆర్ అని మన కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భవిష్యత్తులో మళ్లీ కెసిఆర్ పాత్ర ఉండబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి రైతూ అధ్యక్షులు మెరుగు రాజేశం, ఉయ్యాల కిషన్, మాజీ సర్పంచ్ రవీందర్, సాగర్, శీలం లింగన్న మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ పట్టా పొందిన వీణవంక మండల వాసి

**సూర్య, వీణవంక**




ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్య యందు మొదటి స్థానంలో ఉన్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి పట్టా పొందిన వ్యక్తి మన వీణవంక మండల వాసి కావడం విశేషం. వివరాల ప్రకారం..... తండ్రిలేని లోటు, ఆర్థిక సమస్యలను అధిగమించి మారుమూల గ్రామం నుండి ఎన్.టి.ఆర్ ట్రస్ట్ సహకారంతో ఇండియాలోనే ఇంజనీరింగ్ విద్య యందు మొదటి స్థానంలో ఉన్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి ఉయ్యాల విజయ్ తండ్రి బాలరాజ్ ఇంజనీర్ పట్టా పొంది విజయవాడ నందు జరిగిన ఎన్.టి.ఆర్ ట్రస్ట్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అతిరథుల సమక్షంలో తను పుట్టి పెరిగిన కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామం గురించి, ఎన్.టి.ఆర్ ట్రస్ట్ సహకారంతో ఉన్నత స్థానంలోకి ఎదిగినట్లు తెలిపాడు. నీ పట్టుదల, లక్ష్యము ఉన్నత శిఖరాలకి ఎదగడానికి కష్టాలు అడ్డుకావని, మన గ్రామంలోని పిల్లలకి భావితరాలకు మార్గదర్శనం కావాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నర్సింగాపూర్ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సన్నిహితులు కోరారు.

# శివనామ గాన స్వరాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**

మహాశివరాత్రి సందర్భన్ని పురస్కరించుకొని జగిత్యాలలో ఈనెల 26న ధృడ నిశ్చల మహాసంకల్పశివనామ గాన 24 గంటల స్వరాభిషేకం కార్యక్రమం డాక్టర్.నక్క రాజు చే నిర్వహించనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా బుగ్గారంకు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్ప ఒడెంట్ నక్క రాజు జగిత్యాలలోని వాణినగర్ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఏడవసారి ఏకా



దటిగా 24 గంటలపాటు స్వరాభిషేకం నిర్వహిస్తున్న సందర్భన్ని పురస్కరించుకొని సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. నక్క రాజునూ పలువురు అబి నందించారు. కార్యక్రమ ంలో నీలం దశరథరెడ్డి, మారకైలా సం,సిరిసిల్ల శ్రీనివాస్,జగిత్యాల ప్రేస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఆయిల్నేని శ్రీనివాస్ రావు, చుక్క గంగారెడ్డి, గాయకులు గడ్డం రమేష్, దూడ జీవన్, నక్క గంగారాం, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్,కాసర్ల భీమయ్య, ఆనందం, రఘు, రాజేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్న.

## యాసంగి కొనుగోలు కేంద్రాల పై సమీక్ష

**సూర్య జగిత్యాల**



రాబోవు యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు నిర్వహణ పై సోమవారం జగిత్యాల రూరల్, అర్బన్ మండల తహశీల్దార్ కార్యాలయాల్లో రూరల్,అర్బన్ తహశీల్దార్లు ఏ.శ్రీనివాస్, సి రాం మోహన్‌లు వేరువేరుగా ఐకేపీ సిబ్బంది, ప్యాక్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోవు యసంగిలో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాల్లో చేయవలసిన ఏర్పాట్లు, మౌళిక సదుపాయాల గుర్చి, కేంద్రాల్లో సరిపడా స్థలం,కరెంటు సౌకర్యం, తూర్పార పెట్టె పెద్ద యంత్రాలు, డేటా నమోదు చేయడానికి టాబ్,టాబ్ ఆపరేటర్,పర్యవేక్షణ చేసే కొనుగోలు నిర్వహకుల వివరాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో గత సీజన్‌లో కొనుగోళ్ల ప్రక్రియ ఏ విదంగా జరిగింది, అట్టి ప్రక్రియలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న కేంద్రాలు ఎలా నిర్వహించాలి అనే అంశాలపై చర్చించడం జరిగిందని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు కార్తిక్ రెడ్డి,తిరుపతి, ఎపియం వి.గంగాధర్,ప్యాక్స్ సి.ఈ.ఓ.సురేష్,ఐకేపీ సిసిలు ప్యాక్స్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు విద్య సాగర్ రావు మాజీ మంత్రి రాజేశం గౌడ్, తాజా మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయంలో కెసిఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలి అని అలాగే కెసిఆర్ పాలనలో తెలంగాణ సుబిక్షంగా పాడి పంటలతో అన్నివర్గాల ప్రజలు సంతోషంతో జీవిం చాలంటే మల్లీ సారె రావాలని ప్రార్తించడం జరిగింది. అలాగే పార్టీ ఆఫీస్‌లో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటి మాత శిశువు హాస్పిటల్‌లో పండ్లు పంపిణి చేసి వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు,టౌన్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు అనంద్ రావు,గంగాధర్ ఏ ఎం సీ మాజీ చైర్మన్ శీలం ప్రియా ఒక ప్రవీణ్,,మాజీ కౌన్సిలర్లు అవరి శివకేసరి బాబు దేవేందర్ నాయక్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు, ప్రవీణ్,రాజన్నఅల్లాల, శశంకర్ నాడెపు, గంగారం,అంజన్న, ఆసిఫ్, ఆనంద్ రావు,వెంకటేశ్వర్ రావు, చింతా గంగాధర్, గంగాధర్,కిషోర్,ఎంపీటీసీలు చిత్తరి శ్రీనివాస్, లక్ష్మణ్,సన్నీత్ రావు హరీష్, కమలాకర్ రావు గంగారెడ్డి,ప్రతాప్ నీలి, రిజ్వాన్,ప్రణయ్,భారత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోవడంతో, చలించిన తోటీ మిత్రులు రాయికల్ పట్టణానికి చెందిన శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యులు,కమిటీ సభ్యుల తరపున 31600/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్,ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి,ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము,గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్,సేవాసమితి సభ్యులు మ్యాకల భాను,బూర్ల గోపి,అనుమల్ల సాయి, బొమ్మకంటి నవీన్,సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాలి

**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని, రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్నప్పుడు ఇచ్చిన వైద్యుల, సహాయ సిబ్బంది పేర్లు మాత్రమే ఉండాలని అన్నారు. ఎవరైనా సిబ్బంది వెళ్ళిపోయినా కొత్తవారు వచ్చిన మళ్లీ నమోదు చేయించుకున్న తర్వాతే వారి సేవలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్స్ లో అందిస్తున్న సేవలకు టారిఫ్ బోర్డ్స్ ను తెలిపే విధంగా హాల్లో ప్రదర్శించవలెనని సూచించారు. అర్హత లేని వైద్యులను నియమించుకోరాదని తెలంగాణ మెడికల్ బోర్డు కౌన్సిల్లో తప్పనిసరిగా నమోదయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం,హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మపురి**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు స్థానిక నంది కూడలిలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించు కొని ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో తులసి అర్చన, అభిషేకము తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అయ్యోరి రాజేష్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్, నాయకులు చిలువేరి శ్యాంసుందర్, సంగి శేఖర్, వేముల నరేష్, స్తంభంకాడి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం రోజున గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్,ప్రవాసీలు,కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. గ్రామస్తులు అందరూ కలిసి చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- ముప్పది వేల రూపాయలు మృతుని కుటుంబానికి నాయకులు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశార. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్,మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన నమోదుకు అవకాశం

**సూర్య- సుల్తానాబాద్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన నమోదుకు ఈ నెల 28 వరకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిదని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు ఫారాలు అందజేయవచ్చునని గతంలో నమోదు చేసుకొని వారు వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తిరిగి నమోదు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కేసీఆర్ చిత్ర పటానికి జలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని గ్రామ శివారు వరద కాలువ వద్ద మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు 71 జన్మ దినం ను పురస్కరించుకొని సోమవారం ఆయన చిత్ర పటానికి మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి ఆద్వర్యంలో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయుడు కేసీఆర్ అని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పెన్షన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల మళ్ళీ కేసీఆర్ ను ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అంతకుముందు కేసీఆర్ చిత్ర పటం ముందు కేక్ కట్ చేసి,స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బారస నాయకులు మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వర్దినేని నాగేశ్వర రావు, చల్లపల్లి అంజయ్య, గుండారపు సౌజన్య - గంగాధర్, కో - అప్షన్ మాజీ సభ్యుడు రఫీ, భారస సీనియర్ నాయకులు చీటి విద్యా సాగర్ రావు, మిట్టపల్లి గంగారెడ్డి, సోమ దేవేందర్ రెడ్డి, కల్లెడ శంకర్, మహిళా నాయకురాలు స్వప్న, గోదావరి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## నడి రోడ్డుపై క్షుద్ర పూజలు భయాందోళనలో ప్రజలు

**సూర్య గంగాధర**



మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలు నడవవలసిన సమయం వదిలి కొద్దిమంది క్షుద్ర పూజలతో మూఢ నమ్మకాల బారిన పడి అమాయకులు బలవుతున్నారు. గ్రామస్తుల వివరాలు ప్రకారంగా గంగాధర మండలం రాళ్లపల్లి గ్రామ నుండి తాటి పెల్లి రోడ్డు రహదారిపై క్షుద్ర పూజల కల కలం సృష్టిస్తుంది. క్షుద్ర పూజల పేరుతో నడిరోడ్డుపై పూజలు చేసి రోడ్డుపై పడేయడంతో గ్రామస్తులు భయందోళనలకు గురవుతున్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన లేకపోవడం శోచనీయం. పేద మధ్యతరగతి కుటుంబాలను అలుసుగా తీసుకొని కొందరు క్షుద్ర పూజల పేరుతో డబ్బులు గుంజే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి సంఘటనలో జరుగుతున్నాయని సమాచారం. ఇలాంటి రూపుమాపాలంటే ప్రజలకు అవగాహన కల్పించాలని అవసరం ఎంతైనా ఉంది.

## ప్యాక్స్ చైర్మన్ పదవి కాలం 6 నెలలు పొడగింపు పై హర్షం

**- సీఎం, మంత్రి చిత్ర పటాలకు క్షీరాభిషేకం**

**సూర్య, ఇల్లంతకుంట**



ప్యాక్స్ సహకార సంఘ ల పాలక వర్గ పదవి కాలం పొడిగింపుతో పాలక వర్గం హర్షం వ్యక్తం చేస్తూ సహకార సంఘం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహకారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ల చిత్రపటాలకు క్షేరాభిషేక కార్యక్రమాన్ని ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి,డైరెక్టర్లునిర్వహించారు. ఈ సందర్భంగాచైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సం.రాల నుండి రైతులకు సహకార సంఘం ద్వారా లభించే అన్ని రకాల సేవలు చేశామని, పలు రకాల రుణాలపై సేవలందిస్తూ ముందుకు వెళ్తున్నామని అలాగే ఇప్పుడు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని రైతులకు మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ డైరెక్టర్లు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, కట్టసుధాకర్ రెడ్డి, జంగిటి కొమరయ్య, గజ్జలసత్తయ్య, పల్లె సృజన్ రెడ్డి, పారుపల్లి లక్ష్మి, నాయిని నవీన్ కుమార్,కట్ట లచ్చయ్య, గన్నేరం వసంతనర్సయ్య, నాయకులు దేవేందర్ రెడ్డి నర్సయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.